


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 147 | ఆదివారం 6 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 147 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 SUNDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

### సుపరిపాలనలో తొలి అడుగు...

## కరపత్రాలతో ప్రజల్లోకి వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు




అమరావతి: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజల్లోకి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలంలోని చిన్న బమ్మిడి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. చిన్న బమ్మిడి గ్రామానికి చేరుకున్న అచ్చెన్నాయుడికి స్థానిక ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలోని ప్రతి ఇంటి గడప తొక్కుతూ, ప్రభుత్వ పనితీరును ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. ఏడాది పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో మేలు జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు తీరును, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వారికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం దాదాపుగా నెరవేర్చిందని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన పరిశ్రమలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితో తిరిగి తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## పవన్‌కు పేర్ని సవాల్..



అమరావతి: డిప్యూటీ సీఎం పవన్ కు మాజీ మంత్రి పేర్ని నాని కౌంటర్ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారని.. వారిని రానివ్వమంటూ పవన్ చేసిన వ్యాఖ్యల పైన మాజీ మంత్రి పేర్ని నాని ఘాటుగా స్పందించారు. పవన్ తన కార్యాకర్తలనే పట్టించుకోవటం లేదని.. తన శాఖల్లో ఏం జరుగుతుందో తెలియదని ఎద్దేవా చేసారు. ఈ సారి జగన్ రావాలని ప్రజలు కోరుకుంటున్నార ని పేర్ని నాని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సైకో బ్యాచ్ రెచ్చిపోతుందని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ లక్ష్యంగా పేర్ని నాని కీలక వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో టీడీపీ సైకో బ్యాచ్ రెచ్చిపోతోందని, అరాచకం సృష్టిస్తోందని ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ సర్పంచ్ నాగమల్లేశ్వర రావు పై పట్టపగలు నడిరోడ్డుపై టీడీపీ గుండాలు అత్యంత కిరాతకంగా చేసిన దాడిని చూసి మొత్తం రాష్ట్రం అంతా ఉలిక్కిప డిందని అన్నారు. అధికార మదంతో, కన్నూమిన్నూ కానకుండా తెలుగుదేశం ఉన్మాదులు రక్తపాతం సృష్టిస్తుంటే, కూటమి నేతలు వారిని ప్రోత్సహిస్తూ ఈ రాష్ట్రాన్ని నరకాసుర రాజ్యంగా మారుస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా కూటమి నేతల రౌడీయిజం, గుండాగిరీతో అరాచక పాలన కనిపిస్తోందన్నారు. కూటమి పార్టీలు 164 సీట్లు గెలిచినప్పటికీ మన్నవ గ్రామంలో మాత్రం వైయస్ఆర్‌సీపీ కే మెజార్టీ వచ్చిందని గుర్తు చేసారు. దానికి నాగమల్లేశ్వర రావు నాయకత్వమే కారణమని తెలుసన్నారు. తన రాజకీయ లబ్ధి కోసం గ్రామంలోని ప్రత్యర్థులను రెచ్చగొట్టి నాగమల్లేశ్వర రావు హత్యకు ప్రేరేపించారని ఆరోపించారు. గ్రామాల్లో అశాంతి, అల్లర్లు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందడం ధూళిపాళ్లకు వెన్నతో పెట్టిన విద్య అంటూ మండి పడ్డారు. పవన్‌ను కలవాలంటే పక్క రాష్ట్రంలో షూటింగ్ స్పాట్‌కి వెళ్లాలేమో అని ఎద్దేవా చేసారు. ఐపీయస్‌లు సైతం భయపడి రాజీనామాలు చేసి వెళ్ లిపోతున్నారనన్నారు. జగన్‌ని మళ్లీ అధికారంలోకి రానివ్వను అనడానికి పవన్ కళ్యాణ్ ఎవరని నాని ప్రశ్నించారు. జగన్ గురించి మాట్లాడే స్థాయి పవన్‌కు లేదన్నారు. చంద్రబాబుకి నష్టం జరిగినప్పుడు మినహా ఎప్పుడైనా పవన్ కళ్యాణ్ బయటకొచ్చారా అని నిలదీసారు. జగన్ మళ్లీ రావాలా వద్దా అనేది నిర్ణయాల్సింది ప్రజలే తప్ప పవన్ కళ్యాణ్, చంద్రబాబు కాదన్నారు. మళ్లీ ఈవీఎంలను మేనేజ్ చేసి గెలవచ్చనే ధైర్యంతోనే జగన్‌ని అధికారంలోకి రానివ్వనని చెబుతున్నాడని బయట మాట్లాడుకుంటున్నారని వివరించారు. అందుకే బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని మా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. జనసేన పార్టీ టెంట్ హౌస్‌లాగా అద్దెకిచ్చే పార్టీ అని చెప్పుకొచ్చారు. సొంతంగా గెలవలేక అందరూ ఒక్కటై ప్రజలను దోచుకుంటు న్నారని మండిపడ్డారు. అది చేస్తా, ఇది చేస్తా అని ఎన్నికలకు ముందు చెప్పిన పవన్ కళ్యాణ్, అధికా రంలోకి వచ్చిన ఏడాది కాలంగా ఎక్కడున్నారని నాని నిలదీసారు.

## 'ఏఐ' ఎఫెక్ట్.. భారత్ నైపుణ్యాలను పెంచుకోవాల్సిందే!





కృత్రిమ మేధ కొత్త పుంతలు తొక్కుతోంది. తయారీ, వ్యాపార నిర్వహణ, ఆరోగ్యం, విద్య, కస్టమర్ సర్వీసెస్ తదితర అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. దీంతో.. భారత్ సైతం ఈ సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని ఓ నివేదిక చాటిచెప్పింది. ప్రపంచంలోనే అతిపెద్ద శ్రామిక శక్తిని కలిగి ఉన్నప్పటికీ.. ప్రభావవంతమైన, అందుబాటులో ఉన్న ఏఐ నైపుణ్యాలను వారికి వెంటనే అందించాల్సిన అవసరం ఉందని తెలిపింది. గూగుల్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)ల సహకారంతో ఏవీపీఎన్ అనే సంస్థ 'ఏఐ ఫర్ ఆల్: బిల్డింగ్ ఆన్ ఏఐ-రెడీ వర్క్‌ఫోర్స్ ఇన్ ఆసియా-పసిఫిక్' పేరిట ఓ నివేదికను రూపొందించింది. కృత్రిమ మేధ రంగంలో భారత్‌కు ఉన్న అవకాశాలు, సవాళ్లను ఇందులో పొందుపర్చింది. నివేదిక ప్రకారం.. 2030 నాటికి 'ఆసియా-పసిఫిక్' ప్రాంత జీడీపీకి కృత్రిమ మేధ 3 ట్రిలియన్ డాలర్ల వరకు ఆదాయం ఆర్జించగలదు. యువశక్తి, వేగంగా అభివృద్ధి చెందుతున్న జనాభా కలిగిన భారత్ ఇందులో కీలక పాత్ర పోషించగలదు. ఏఐ ఆధారిత ఆటోమేషన్‌లో పురోగతిని లెక్కలోకి తీసుకుంటే.. డేటా ఎంట్రీ, షెడ్యూలింగ్, కస్టమర్ సర్వీస్ వంటి అడ్మినిస్ట్రేటివ్, సపోర్ట్ రంగాల్లోని ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉంది. ఈ తరహా ఉద్యోగాల్లో మహిళలు, అసంఘటిత కార్మికులు, డిజిటల్ అక్షరాస్యతలో వెనుకబడినవారే ఎక్కువగా ఉన్నారు. తయారీ, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెద్దమొత్తంలో అసంఘటిత కార్మికులు ఉన్నారు. ఈ రంగాలను ఏఐ, ఆటోమేషన్‌లు తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఏఐ స్కిల్స్‌ను అందిపుచ్చుకోని క్రమంలో వీరు ఉద్యోగ మార్కెట్‌లో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. దేశ యువతలో చాలామంది ప్రస్తుతం తమ మొదటి ఉద్యోగ వేటలో ఉన్నారు లేదా మెరుగైన అవకాశాల కోసం నైపుణ్యాలను పెంచుకోవాలని ఆశిస్తున్నారు. నివేదిక ప్రకారం.. యువత పొందుతున్న నైపుణ్య శిక్షణకు, సంస్థలు ఆశిస్తున్న వాటిమధ్య సంబంధం లేనట్లు కనిపిస్తోంది. అభ్యర్థుల విషయంలో కొన్నేళ్ల క్రితం ఉన్నవాటితో పోలిస్తే చాలా భిన్నమైన ప్రొఫైల్‌లను నేడు సంస్థలు కోరుకుంటున్నాయి. కేవలం డిగ్రీలే కాకుండా.. క్రిటికల్ థింకింగ్, అవసరానికి తగినట్లు తమనుతాము మార్చుకోవడం, ఏఐ టూల్స్‌ను సమర్థంగా ఉపయోగించడం వంటి నైపుణ్యాల కోసం చూస్తున్నాయి. భారత్‌లో 'ఏఐ'ను అందిపుచ్చుకునే విషయంలో డిజిటల్ యాక్సెస్ కూడా ప్రధాన అడ్డంకి. అనేక గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇప్పటికీ స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్నెట్ సదుపాయం లేదు. ఉజ్వల ఏఐ భవిష్యత్తు కోసం ఈ డిజిటల్ అంతరాలను తగ్గించాలని నివేదిక సిఫార్సు చేసింది.

## అమరావతికి మరో 20 వేల ఎకరాలు... సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

**నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే: నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి**

**గోపీచంద్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు**



అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు. అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### పాశమైలారం ఘటన..

## మరో 3 మృతదేహాల వివరాలు గుర్తింపు



పాశమైలారం: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనలో మరో 3 మృతదేహాల వివరాలను గుర్తించారు. ఇద్దరు బిహార్, ఒకరిని ఒడిశా కార్మికులుగా అధికారులు గుర్తిం చారు. ఇప్పటివరకు 36 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగి ంచారు. సిగాచీ బాధితుల కోసం ఘటనాస్థలికి బిహార్ నేతలు చేరుకు న్నారు. సహాయ కేంద్రం వద్ద బాధిత కుటుంబాలతో బిహార్ ఎంపీ, నేతలు మాట్లాడారు.

**40కి చేరిన మృతులు:** సిగాచీ పరిశ్రమలో శిథిలాల తొలగింపు ఆరో రోజు కొనసాగుతోంది. ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది భవన శిథిలాలు తొలగిస్తున్నారు. మరోవైపు, ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మున్మున్ చౌదరి మృతిచెందారు. దీంతో భారీ పేలుడులో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 40కి పెరిగింది

## ధర్మవరంలో అప్పలరాజును పరామర్శించిన హోంమంత్రి అనిత




అమరావతి: ఏపీ హోంమంత్రి అనిత నేడు అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పల్లా అప్పలరాజును పరామర్శించి ధైర్యం చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నేత కలిగట్ల సూర్యనారాయణను కూడా అనిత పరామర్శించారు. అంతకుముందు, ఆమె గ్రామంలోని శ్రీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక, 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. తాను ఎన్నికల కోసం రాలేదని, ప్రజల బాగోగులు తెలుసుకునేందుకు వచ్చానని స్పష్టం చేశారు. ధర్మవరం గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల పాలనలో గ్రామాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి విమర్శించారు. సర్పంచ్‌లకు కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనేందుకు కూడా నిధులు లేని దుస్థితి ఉండేదని అన్నారు. నాడు-నేడు పేరుతో నిధులు దుర్వినియోగం చేశారని, ఎన్నో పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని, ఇందుకోసం 'ఈగల్' అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని హోంమంత్రి తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తున్నామని అనిత వెల్లడించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో త్వరలోనే స్టీల్ ప్లాంట్, టాయ్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆమె ప్రకటించారు.




రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ప్రభుత్వం అందించే వివిధ పథకాలను అర్హులైన పేదలు వినియోగించుకోవాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 05 :ప్రభుత్వం అందించే వివిధ పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులు అందిపుచ్చుకొని వారి స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు యంత్రాలు, చెక్కులు పంపిణీ చేశారు.ప్రజల జీవనోపాదులు మెరుగుపరచుకోవడానికి మెప్మా శాఖ ద్వారా చీరాల మండలంలో 2, బాపట్ల మండలంలో 2 లబ్ధిదారులకు ఎలక్ట్రికల్ ఆటోలను ముద్రా రుణం కింద జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఒక్కొక్క యూనిట్ ఖరీదు రూ 3 లక్షల 63 వేలు, ఈ వాహనాలను రాపిడో సంస్థతో అనుసంధానించడం ద్వారా లబ్ధిదారులకు రూ 56 వేలు ప్రోత్సాహకం అందజేయబడుతుందని వారు తెలిపారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 646 మంది సభ్యులకు బ్యాంకు లింకేజీ పథకం ద్వారా, 3686 మందికి శ్రీనిధి పథకం ద్వారా, 384 మందికి లక్ పతి దిది ద్వారా, 14 మంది సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా రూ 53 కోట్ల 42 లక్షల చెక్కును మరియు మెప్మా శాఖ ద్వారా 340 మంది స్వయం సహాయక గ్రూపు సభ్యులకు వివిధ బ్యాంకుల ద్వారా సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా రుణం క్రింద రూ 5 కోట్ల 20 లక్షల చెక్కులను జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు లబ్ధిదారులకు అందజేశారు.జిల్లా కలెక్టర్ వద్ద గల డి ఎం ఎఫ్ నిధుల నుండి సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలకు, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు, గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కు మొత్తం 68 యూనిట్లకు 8 సీసీ కెమెరాలు చొప్పున మొత్తం 544 కెమెరాలను రూ 1 కోటి 47 లక్షల రూపాయలు వెచ్చించి వారికి అందజేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ని 1227 మంది విద్యార్థులకు




ఒక కోటి 18 లక్షలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలోని 925 మంది విద్యార్థులకు రూ 57 లక్షల 22 వేల రూపాయలు వెచ్చించి స్టడీ చైర్లు, పూరి మేకర్లు, బాండ్లీలు, ఆర్వో ప్లాంట్లు, వేడినీళ్ల గీజర్లు, టీవీలు, ఎయిర్ కూలర్ల ను జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు వసతి గ్రహాలకు అందజేశారు. జిల్లాలోని 2200 మంది క్లాత్ మిత్ర, శానిటేషన్ కార్మికులకు డిఎంఎఫ్ నిధుల నుండి 47 లక్షలు వెచ్చించి 5 రకాల భద్రతా పరికరాలను ( బూట్లు, గ్లౌజులు, హెల్మెట్లు, మాస్కులు, ఏప్రాన్ ) జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు అందజేశారు.రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 3 గ్రూపులకు వ్యవసాయ డ్రోన్లు, ముగ్గురికి పవర్స్ ప్రేయర్లు, ఒకరికి బ్యాటరీస్ ప్రేయర్ ను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ లబ్ధిదారులకు అందజేశారు. వ్యవసాయ డ్రోన్ల వినియోగంలో ఒక్కొక్క గ్రూపులో 5 గురు సభ్యులు ఉంటారని, ఒక యూనిట్ ఖరీదు 9 లక్షల 80 వేల రూపాయలు, అందులో గ్రూపుకు 80 శాతం సబ్సిడీ కింద 7 లక్షల 84 వేల రూపాయలు వస్తుందని, రుణం ఒక లక్ష 96 వేల రూపాయలని, అదేవిధంగా పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లలో లబ్ధిదారులకు 80 శాతం సబ్సిడీ వస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.ఈ కార్యక్రమంలో 5 గురు సభ్యులకు సిసిఆర్సి కార్డులు అందజేశారు.అలింకో, కాన్పూర్ వారి ద్వారా విభిన్న ప్రతిభావంతులలో ఇద్దరికీ మోటారు సైకిళ్ళు, ఒకరికి ట్రై సైకిల్, 4 గురికి వీల్ చైర్లు, ఇద్దరికీ వినికిడి యంత్రాలను( కుడి, ఎడమ ) జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు అందజేశారు. మెప్మా శాఖ ద్వారా ప్రతి మండలంలో, ప్రతి వార్డులో సి ఎస్ సి కేంద్రాల ద్వారా డిజిటల్ సర్వేసుల నిర్వహణకు డిజిటల్ లక్ష్మి కార్యక్రమం ద్వారా మెప్మా శాఖ సిబ్బంది 56 మందికి బయోమెట్రిక్



యంత్రాలను, 30 మందికి ట్యాబ్ లను జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, ఎస్ సి సంక్షేమ శాఖ అధికారి రాజ్ దేబోరా, బి సి సంక్షేమ శాఖ అధికారి శివలీల, వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ఎం జ్యోస్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.67 కోట్లతో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతు



విజయనగరం,:జిల్లాలోని 23 సాంఘిక సంక్షేమ వసతిగృహాలను రూ.4కోట్లు, 67లక్షల, 95 వేలతో మరమ్మతు చేయిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ, ఆర్ అండ్‌బి తదితర శాఖల అధికారులతో కలెక్టరేట్లో శనివారం సమావేశాన్ని నిర్వహించి, పనుల ప్రగతిపైన, విద్యార్థుల హాజరు శాతంపైనా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టళ్ల మరమ్మతులో భాగంగా వారం రోజుల్లోగా అన్ని హాస్టళ్లలో కిటికీలు, తలుపులు బాగుచేయించి, దోమలు రాకుండా మెష్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే రెండు వారాల్లోగా అన్ని హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం లేదా మరమ్మతులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. మిగిలిన మరమ్మతు పనులను నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థుల హాజరు శతశాతం ఉండాలని ఆదేశించారు. ఎవరైనా విద్యార్థులు ఇప్పటికీ హాస్టల్‌లో చేరకపోతే, కారణాలను కనుగొని వారిని రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం నుంచి హాస్టల్ విద్యార్థులందరికీ వైద్య పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ఆదేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడైనా తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ డిడి ఎం.అన్నపూర్ణ, ఆర్ అండ్‌బి ఎస్‌ఈ కాంతిమతి, వసతిగృహ సంక్షేమాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది - వేగేశన నరేంద్ర వర్మ

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 05: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని శనివారం స్థానిక 33వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అని అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి బాపట్ల పట్టణంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటుచేయడం జరిగింది. సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు బాపట్ల నియోజకవర్గంలో 254 మంది



అర్హులైన లబ్ధిదారులకు రూ.2కోట్ల 45 లక్షల 54వేల 150లు వైద్య ఖర్చులనిమిత్తం అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలకు అందించాల్సినటువంటి వైద్యంలో నిర్లక్ష్యం వహించగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన నిపుణులైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆస్పత్రి నుంచి 300 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందిని అన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో రూ. 45లక్షలతో సెంట్రల్ డివైడర్ సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. బాపట్ల మున్సిపల్ పరిధిలో రూ.25లక్షలతో 5 పార్కులు సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో రూ. 80లక్షలతో రోడ్లు, డ్రెయిన్లు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూలు నందు రూ. 1కోటి 40లక్షలతో నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది. రెండు మూడు నెలలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్క్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు మరియు క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నెత్తుటి ఏర్లు సంస్కృతి జగన్ దే

మంగళగిరి,:అధికారం కోల్పోయిన వైసీపీ నాయకులు రాష్ట్రంలో అసత్యపు ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర. ఆ మేరకు ఆయన తీవ్రంగా విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి ప్రెస్ మీట్ నిర్వహించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. అరాచకాలు, విధ్వంసాలు, కక్షసాధింపులతో ప్రజలను పీడించుకుతిన్నారన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. గుంటూరు జిల్లాలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున దాడులు చేయించి, టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. దీనివల్ల అనేక మంది గ్రామాలు వదిలి వెళ్లిన సందర్భాలు ఉన్నాయన్నారు. గతంలో టీడీపీ నాయకులపైన అచ్చెన్నాయుడు దగ్గర నుంచి నామీద, మా నాయకుడు చంద్రబాబునాయుడుగారిని కూడా కక్ష సాధింపుతో జైలుకు పంపించింది వాస్తవం కాదా..?" పచ్చని పల్లెల్లో నెత్తుటి మరకలు చేసింది వైసీపీయేనని, జగన్ ఫ్యాక్షన్ సంస్కృతితో గ్రామాల్లో కత్తులు తిప్పి అరాచకాలు చేసింది వైసీపీ నాయకులే అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నాగమల్లేశ్వరరావు అనే వైసీపీ నాయకుడు సర్పంచ్‌గా ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడి, గ్రామాల్లో వ్యక్తిగత దాడులకు దిగి అక్రమ కేసులు పెట్టాడని, బాబూరావుపై దాడి చేస్తే దాదాపు నెల రోజులు ఆసుపత్రిలో ఉన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊరు వదిలి వెళ్లిపోయిన వారు, ఇప్పుడు మళ్లీ వచ్చి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ వ్యక్తిగత కక్షలకు పార్టీ రంగులు పులుముతున్నారన్నారు. విజయవాడలో చెన్నుపాటి గాంధీ కన్ను పొగొట్టింది వైసీపీ ప్రభుత్వమే అంటూ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దళిత సీఐ ఆనందరావును బ్లాక్ మెయిల్ చేసి బెదిరించడంతో అతను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. వైసీపీ నాయకుడు పెద్దారెడ్డి చెప్పిన పనులు చేయలేదని గుర్రయ్య అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని, అలాగే పేదవాడైన అమర్‌నాథ్ ను పెట్రోల్ పోసి తగలబెట్టింది వైసీపీ ప్రభుత్వమే. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య వంటి దాదాపు 80 మంది తెలుగుదేశం నాయకులను పెట్టనపెట్టుకుంది వైసీపీ దుర్మార్గమైన ప్రభుత్వమే.జగన్మోహన్ రెడ్డి ఇంటి సమీపంలో ఒక దళిత బిడ్డపై అత్యాచారం జరిగినా పట్టించుకోలేదన్నారు. దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేస్తే అతన్ని తీసుకొచ్చి ఊరేగించారన్నారు. పోలీస్ స్టేషన్లలో కేకులు కట్ చేయించారు. ఒక మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ను హింసించి, వేధించి అతని ప్రాణాలు పోవడానికి కారణం వైసీపీయే. ఇసుక దందాను ప్రశ్నిస్తే దాడులు చేసి శిరోముండనం చేసింది కూడా వైసీపీనే కదా.




మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరిపింది వైసీపీయేనని, పులివెందులలో అత్యాచారం చేసి హత్య చేస్తే, పరామర్శకు అనిత వెళ్తే ఆమెపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టింది వాస్తవం కాదా..?. అలాగే తెలుగుదేశం కార్యాలయంపై దాడులు చేయించి, దాడులు చేసిన వారికి ప్రమోషన్లు ఇప్పించారు. చంద్రబాబునాయుడు ఇంటిపై దాడి చేసిన జోగి రమేష్‌కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చారన్నారు. కక్షపూరితమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి... తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై ఎవరైతే దాడులు చేశారో వారికి ప్రమోషన్లు ఇచ్చి క్రిమినల్స్ ను ప్రోత్సహించింది వైసీపీయే. బూతులు మాట్లాడిన వారికి రక్షణ కల్పించారు. పత్రికల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ ఒక జీవో తెచ్చింది కూడా వైసీపీయే అంటూ ఆయన పేర్కొన్నారు. బియ్యం కొట్టేసినవాడు మాట్లాడుతున్నాడు.. దొంగపట్టాలు ఇచ్చినోడు మాట్లాడుతున్నాడు.. ప్రజాస్వామ్యంలో ఇంత నీచానికి దిగజారుతారా.. సిగ్గులేకుండా బరితెగించి మాట్లాడతారా..?. వైసీపీ ప్రభుత్వం హయాంలో అధికారులను వేధించారని, అనేకమంది ఐఏఎస్ అధికారులు జైలుపాలయ్యారు, ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నారు. తమ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాలు, కథనాలు, ప్రెస్ మీట్లు పెట్టించారు. దోపిడీ దొంగలు వచ్చి ప్రెస్ మీట్లు పెడుతుంటే బాధ అనిపిస్తుంది. గతంలో పాస్టర్ ప్రవీణ్ యాక్సిడెంట్‌లో చనిపోతే, దాన్ని మతాల మధ్య విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నించారన్నారు. క్రిమినల్ మనస్తత్వం ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని పేర్కొంటూ, పిల్ల సైకోలు చేసిన తప్పులు తప్పించడం కోసం తప్పుడు ప్రెస్ మీట్లు పెట్టడం, బ్లాక్ మెయిల్ చేయడం, అధికారులను వ్యక్తిగత స్వార్థానికి వాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ముంబై నటి కాదంబరి జత్వానీ విషయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీసు వ్యవస్థను ఎలా ఉపయోగించుకున్నారో ఆమె స్వయంగా చెప్పిన పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం ఏడాది కాలంలో ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీల ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.4000 పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, వికలాంగులకు రూ.6000, కిడ్నీ వ్యాధి గ్రస్తులకు రూ.10,000, పూర్తిగా బెడ్ మీద ఉన్నవారికి రూ. 15000 ఇస్తున్నాం. దాదాపు 2 కోట్ల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమందికి ఇచ్చామని, గతంలో 42 లక్షల మందికి ఇస్తే, ఈరోజు 67 లక్షల మందికి తల్లికి వందనం ఇచ్చాం. రోడ్ల గుంతలను పూడ్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేశామని, గ్రామాల్లో సీసీరోడ్లు వేశామని తెలిపారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత ఇవ్వనున్నాం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నాం. మీరు చేయలేని పనులు మేము చేస్తుంటే.. చూసి తట్టుకోలేక.. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. బురదజల్లే కార్యక్రమాలకు కొంతమంది పేటిఎం బ్యాచ్‌లను పెట్టుకొని మీరు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ప్రజలే మీకు బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం అంటూ మంత్రి పేర్కొన్నారు. త్వరలో మీ పార్టీ మొత్తం ఖాళీ అయిపోవడం ఖాయం.. ఫ్రస్టేషన్‌లో రోజుకో మాట మాట్లాడుతున్నారు. సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ రాజీనామా, సింగయ్యకు సంబంధించిన వీడియోలు వంటి విషయాలను కూడా వైసీపీ రాజకీయం చేస్తోందన్నారు. దొంగతనం చేసి డబ్బులు కట్టేస్తే.. దొర అయిపోతారా..? అక్రమంగా ఇళ్ల పట్టాలు సృష్టించి ఎన్నికల్లో కొడుకును అందలం ఎక్కించడం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులను మీ పక్కన కూర్చోబెట్టుకుని ప్రోత్సహిస్తారా..?. తప్పుడు ప్రచారాలు చేస్తే నమ్మడానికి ప్రజలు ఎవరు సిద్ధంగా లేరంటూ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# అభాగ్యులకు అండగా నిలుస్తున్న "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్"



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 05 : అనారోగ్యంతో ఉంటూ కుటుంబ పోషణకు కూడా ఇబ్బందులు పడుతున్న బాధితులను "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" ద్వారా ఆదుకోవడంతో పాటు వారికి మనోధైర్యాన్ని కల్పించే విధంగా భరోసా ఇస్తున్నామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు బుర్ల సురేష్ అన్నారు. శనివారం పట్టణంలోని 33 వ వార్డు అరవ కాలనీకి చెందిన దువ్వ. సామెలు కారు డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. కొన్ని నెలల క్రితం పక్షవాతం రావటం తో తాను కేవలం ఇంటికే పరిమితం కావటం తో కుటుంభ పోషణ కష్టమైయ్యింది. విషయం "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" సభ్యుని దృష్టికి రాగా సభ్యుల సహకారం తో పక్షవాతంతో బాధపడుతున్న సామెలుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ అరవ కాలిని కి చెందిన సమెలు లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తు కుటుంబన్ని పోషించుకుంటున్న తరుణంలో పక్షవాతం రావడంతో వైద్యం చేయించుకోవడానికి కూడా ఆర్థిక పరిస్థితి లేదన్నారు. కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉండడంతో కుటుంబ సభ్యులు కూడా వదిలి వెళ్ళిపోవడంతో ఒంటరిగా ఉంటున్న సామేలు ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించిపోవడంతో క్షతగాత్రుడికి మా సభ్యుల సహాయ సహకారాలతో రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి బాధితుడికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణ, మద్దిబోయిన గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు, నరాలశెట్టి నాగరాజు, మచ్చ కృష్ణారెడ్డి, భీమా కోటేశ్వరరావు, షేక్ సుభాని, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఒప్పందాలపై ప్రభుత్వం పునరాలోచించకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమం తప్పదు

భీమవరం (రాయల్ జర్నలిజం)జులై 5స్మార్ట్ మీటర్లను నేలకేసి బద్దలు కొడ్తామని ప్రగల్భాలు పలికిన కూటమి నేతలు నమ్మబలికి ఓట్లేయించుకుని స్మార్ట్ గా స్మార్ట్ మీటర్లను బిగించేస్తున్నారని, విద్యుత్ ఒప్పందాలపై ప్రభుత్వం పునరాలోచించకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమం తప్పదని సిపిఐ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, సహాయ కార్యదర్శి మల్లుల శ్రీనివాసరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు హెచ్చరించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేయాలని, అదానీతో సోలార్ విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని, ట్రూఅఫ్ ఛార్జీలు రద్దు చేయాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా భీమవరంలో విద్యుత్ ఎడిఈ కార్యాలయం వద్ద శనివారం సిపిఐ, ఎఐటియుసి నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వినియోగదారుల గొంతు కోసి అదానీ, షిర్డిసాయి కంపెనీలను ఉద్ధరించడానికే కూటమి సర్కారు ముందుకెళ్తుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 15,485 కోట్ల భారం ప్రజలపై మోపారని నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందం వల్ల 25 ఏళ్లపాటు లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందని దీన్ని నాడు వ్యతిరేకించిన కూటమి నాయకులు ఇప్పుడు సమీక్ష చేయకుండా దాని అమలుకు ముందుకు రావడం దారుణమని విమర్శించారు. ఒక్కో స్మార్ట్ ర్ట్ మీటరుకు 18 వేలు ఖర్చవుతోందని ప్రతినెలా ఇచ్చే విద్యుత్ బిల్లులో దీనిని కలుపుతారని దీన్ని అడ్డుకుంటామని నాయకులు హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లతో కరెంట్ యూనిట్లు రెండు, మూడు రెట్లు అదనంగా నమోదవుతాయని, వాటిని బిగిస్తే తిరుగుబాటు తప్పదని నాయకులు హెచ్చరించారు.




కార్యక్రమంలో నాయకులు నీలాపు చిత్తరంజన్, నీలాపు శ్రీను, బంగారు శివ, రెల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# కల్లుపై కక్షగట్టిన సర్కార్-బెల్టుషాపులు మిగిల్చి కష్టాలు

- గంజాయితోపాటు కల్తీ మధ్యాన్ని అరికట్టాలి.
- జిల్లాలో 4వేలు బెల్టుషాపులు - చేతిలెత్తేసిన ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్



భీమవరం రాయల్ జర్నలిజం)జులై 5:అక్రమ మద్యాన్ని, కల్తీ మద్యాన్ని అరికట్టకుండా బెల్టుషాపులు తొలగించకుండా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్. చేతిలెత్తేయడం సిగ్గుచేటని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి విమర్శించారు. శనివారం భీమవరం డివిజన్ కల్లుగీత కార్మికుల సమావేశం స్థానిక సిఐటియు ఆఫీసులో కడలి పాండు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గీత కార్మిక సంఘం కరపత్రం ఆవిష్కరించి అనంతరం నరసింహమూర్తి మాట్లాడుతూ తెలుగు దేశం కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో గీత కార్మికులకు ఏంచేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సుపరిపాలనలో గీత కార్మికులు జీవన పోరాటం చేయాల్సిన దుస్తితి ఏర్పడిరదన్నారు. కూటమి ప్రభుత్వం గీత కార్మికుల కుటుంబాలపై కక్షగట్టి విచ్చలవిడిగా బెల్టుషాపులు పెట్టించి కల్లు అమ్మకాలు లేకుండా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తంచేశారు. అక్రమ మద్యం, కల్తీ మద్యం వరదలా పారుతోంది. గత ప్రభుత్వంలో బెల్టుషాపులు లేవు, అక్రమ మద్యం లేదు. కూటమి ప్రభుత్వంలో ప్రజా ప్రతనిధులు మద్యం షిండికేట్లు, ఎక్సైజ్‌డిపార్ట్‌మెంట్ కలసి ఇదొక కూటమిగా ఏర్పడి రాజ్యాంగేతర శక్తిగా పాలిస్తున్నారని దుయ్యబట్టారు ముఖ్యమంత్రిగారు అవినీతికి తావులేదని అంటున్నారు. అక్రమాలు జరిగితే సహించనని అంటున్నారు. బెల్టుషాపులు అమ్మితే బెల్టుతీస్తామంటున్నారు. సంతోషమే కాని నడుస్తున్నది షిండికేటర్ల రాజ్యం మా మూళ్ళు మత్తురాజ్యం. లక్షలో బెల్టుషాపులు వేలంపాటు ఎక్సైజ్‌వార్కి తెలియకుండా జరిగాయా? గీత కార్మికులు మామూళ్ళు ఇవ్వలేరు. తాటికల్లు ఎంతగొప్పద్కెనా ఎన్ని ఔషద గుణాలు ఉన్నా రషాయనాల బ్రాంధీముంది బలాదూర్ అన్నట్లుగా కూటమి ప్రభుత్వం కల్లును చిన్న చూపు చూస్తోందన్నారు. మన బాదల్ని 14వ తేదీన కలెక్టరు గార్కి చెప్పుకుందాం గీతకార్మికులంతా మోకులు ముస్తాదులు ధరించి తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బొర్రా గోపీమూర్తిగారు హాజరౌతారు. ఎక్స్‌గ్రేషియో రద్దుచేసి గీతకార్మిక కుటుంబాలకు ఈ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. ఎన్నికలకు ముందు గీత కార్మికులకు 340 మద్యం షాపులు ఇస్తామని అధికారంలోకి వచ్చాక మాటమార్చి మోసం చేశారన్నారు. ఏ భ్రుత్వం అధికారంలోకి విచ్చినా గీత కార్మికుల గురించి ఆలోచించే ప్రభుత్వ లేనప్పుడు ఏలాంటి ప్రభుత్వం వచ్చినా ఒక్కటేనన్నారు. ఈ సమవావేశంలో చింతపల్లి చినవీరాస్వామి, తుంగ సాయిబాబు, కొప్పిశెట్టి వెంకట సత్యనారాయణ, దొంగ సత్యనారాయణ, వీరవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులు అమలుచేసి డిఏ బకాయిలు చెల్లించాలి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు




తణుకు, (రాయల్ జర్నలిజం)జులై 5: ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులు చేపట్టి ఐదు డిఏ బకాయిలు చెల్లించాలని 12 వ పీఆర్సీ అమలుతో పాటు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న సమస్యలు పరిష్కారించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా శనివారం తణుకు ఆర్టీసీ డిపోవద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా నుద్దేశించ భీమారావు మాట్లాడుతూ అన్ని అర్హతలు కలిగిన అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేదా సుప్రీం కోర్టు ఆదేశాలు మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. వేతనాలు చెల్లింపులో కాంట్రాక్టర్ దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడ పనిచేసే వారికి అక్కడే ఇఎస్ఐ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కమిటీ సభ్యుడు కె. శేఖర్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు అమలుకు అవసరమైన బస్సులు పెంచాలని ఖాళీగా వున్న ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. ఎలక్ట్రిక్ బస్సులు నిర్వహణ ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించాలని ప్రైవేట్ వ్యక్తులకు అవకాశం ఇవ్వరాదన్నారు. కాలం చెల్లిన బస్సుల బ్రేక్ డౌన్ కు గ్యారేజ్ సిబ్బందిని భాధ్యులును చేయడం ఫనిష్మెంట్లు ఇవ్వడం మానుకోవాలని కోరారు. ఉద్యోగుల,రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ తణుకు డిపో అధ్యక్షుడు రాకడ రాజు, కార్యదర్శి టివి శ్రీనివాస్ ధర్నాకు నాయకత్వం వహించారు.

## కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని నిలిపివేయాలి

# అదానీతో విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసుకోవాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు




తణుకు, (రాయల్ జర్నలిజం)జులై 5: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేయాలని, అదానీతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని, ట్రూఅఫ్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ప్రజలపై విద్యుత్ భారాలు నిరసిస్తూ సీపీఐ ఇచ్చిన రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా శనివారం తణుకు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం విద్యుత్ శాఖ తణుకు ఎడిఇ కు సమర్పించారు.ధర్నా నుద్దేశించి భీమారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్ల పెట్టనివ్వకుండా అడ్డుకోమని ప్రజలకు పిలుపు నిచ్చి స్వయంగా స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగిస్తుంటే ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ధ్వంధ్వ ప్రమాణాలు విడనాడాలని హితవు పలికారు.అదానీతో సోలార్ విద్యుత్ ఒప్పందం కారణంగా ఇరవై ఐదు ఏళ్ళ పాటు లక్షా పదివేల కోట్ల రూపాయలు భారం రాష్ట్ర ప్రజలపై పడుతుందన్నారు.తక్షణమే అదానీతో సోలార్ విద్యుత్ ఒప్పందం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలపై ఎలాంటి విద్యుత్ భారాలు మోపమని చెప్పిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో నాలుగు పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. ట్రూఅఫ్ ఛార్జీలు పేరుతో, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారన్నారు. ప్రజలపై విద్యుత్ భారాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు దేవ పెద్దిరాజు, చిక్కాల దుర్గా ప్రసాద్, ఇసుకపల్లి రమేష్, ఐశెట్టి కిషోర్, పి. భాస్కర్, ఎ. త్రివిక్రమ్, ఎ.కె గంగాధరరావు, నాగశ్రీనువాసు, నూనె రాధాకృష్ణ తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.




# మహిళ బృందాలచే హనుమాన్ చాలీసా పారాయణం



భీమవరం (రాయల్ జర్నలిజం)జులై 5:దశమి సందర్భంగా భీమవరం, గరగపర్రు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ సువర్చలా వీర సంజీవ ఆంజనేయ స్వామి ఆలయం నందు మహిళ బృందాలచే హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న %ూ.వీ.జ% మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు మాట్లాడుతూ మనకు ధైర్యాన్ని ,శక్తిని, ఆరోగ్యాన్ని ప్రసాదించే ఆంజనేయుని ఆరాధించడం, హనుమాన్ చాలీసా పారాయణం చేయడం ద్వారా సకల బాధలు, సర్వ రోగాలు హరిస్తాయని, అటువంటి కార్యక్రమాన్ని ప్రతి శనివారం ఉదయం ఆలయంలో ఏర్పాటు చేయడం శుభదాయకం అని అన్నారు. ఆధ్యాత్మికవేత్త పెన్మెత్స రామ్మోహన వర్మ (పూనా రాము) ఆధ్వర్యంలో అమ్మ సేవ మహిళా బృందంచే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించి, ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ వ్యవస్థాపకులు మంతెన ఆంజనేయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదిరాజు శ్రీనివాసరాజు, దాట్ల కృష్ణంరాజు, అల్లు శ్రీనివాస్, జవ్వాది పద్మశ్రీలు పాల్గొనగా ,ఆలయ అర్చకులు కొత్తపల్లి కృష్ణ శర్మ పూజాదికాలు నిర్వహించారు.



# ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి




భీమవరం (రాయల్ జర్నలిజం)జులై 5: పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మద్దుల రాము ఆధ్వర్యంలో భీమవరం పట్టణం 18,19 వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఇప్పుడు ఎన్నికలు లేవని ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడానికి మీ ఇంటికి వచ్చినట్లు చెప్పారు.టిడిపి




అంగన్వాడీ డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయణమ్మ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు మద్దుల రాము మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాలనుసారం భీమవరం పట్టణంలోని గడపగడపకు వెళ్లి ప్రజల అభిప్రాయాలు సలహాలు సమస్యలను తెలుసుకుంటున్నమన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లబోయిన గోవింద్ టిడిపి నాయకులు మెంటే గోపి గంటా త్రిమూర్తులు ఎండి నౌషాద్ భీమవరపు పెద్దిరాజు పడమటి నరసింహమూర్తిఫీ.హైమావతి మళ్లీపూడి సత్యనారాయణ ఎండి షాభు ఎస్కే రబ్బాని ఎండి ఫిరోజ్ సయ్యద్ నశిమబేగం ఎండి షబీనా గంధం రాధ యలమంచిలి శ్రీనివాస్ బొక్క శ్రీనివాస్ డివిఎస్ఎన్ రాజు నక్క గోవింద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఆ రుసుముల్ని పెంచారు, రూ.20 నుంచి రూ.4,500 వరకు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తూనిక యంత్రాల పరిశీలన, స్టాంపింగ్ రుసుములను స్వల్పంగా పెంచింది. 5 నుంచి 50 కిలోల వరకు ఉండే ఇనుప తూకం వస్తువుల రుసుము పెరిగింది. 10 టన్నుల పైబడిన తూకం యంత్రాల రుసుమును కూడా సవరించారు. వసతిగృహాల్లో పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. జూనోసిస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. తూనిక యంత్రాల పరిశీలన, స్టాంపింగ్ రుసుములను స్వల్పంగా పెంచింది. ఇకపై 5 నుంచి 50 కిలోల వరకు ఉండే ఇనుప తూకం వస్తువుల రుసుమును పెంచారు. అలాగే సిలిండర్ రూపంలో ఉండే వాటి ధరలను కూడా సవరించారు. 10 టన్నుల పైబడిన తూకం యంత్రాల రుసుము కూడా పెంచింది ఏపీ ప్రభుత్వం. ఈ మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లోగా తెలియజేయాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం 5 నుంచి 50 కిలోల వరకు ఉండే ఇనుప తూకం వస్తువులకు రూ.20 నుంచి రూ.30 వరకు రుసుము ఉంది. ఇకపై దీనిని రూ.30గా వసూలు చేస్తారు. కిలో నుంచి 20 కిలోల వరకు సిలిండర్ రూపంలో ఉండే వస్తువులకు రూ.20 తీసుకుంటారు.టేపులు, బీమ్ స్కేల్, సర్వేయింగ్ చైన్లు, పిల్లల తూకం స్కేలు, కిచెన్ స్కేల్ ధరలు కూడా మారాయి. ఇంతకుముందు 10 టన్నులు పైబడిన తూకం యంత్రాలకు రూ.3 వేలు రుసుము ఉండేది.. ఇప్పుడు అది రూ.4,500 చేశారు. ఈ ధరలకు సంబంధించి ఎక్స్ అఫీషియో కార్యదర్శి సౌరభ్‌గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒకవేళ ఈ రుసుముల పెంపుపై అభ్యంతరాలు ఉంటే కనుక 15 రోజుల్లోగా పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేయాలి అన్నారు.'వేసవి సెలవుల తర్వాత వసతిగృహాలు పునఃప్రారంభమైన నేపథ్యంలో వాటిల్లోని వంట గదులు, సరకు నిల్వ గదులను తనిఖీ చేయాలి. రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరేట్‌లోని జేడీల నుంచి జిల్లా స్థాయిలోని అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి వరకు అన్ని స్థాయిల అధికారులు తనిఖీలు చేపట్టాలి. ప్రతి వసతి గృహంలోనూ పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలి' అని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.'ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పశువైద్యశాలలు, ప్రాంతీయ వెటర్నరీ ఆసుపత్రులు, వెటర్నరీ పాలిక్లినిక్, వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేస్తాము. మొత్తం 5.37 లక్షల టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేశాము' అని పశుసంవర్ధకశాఖ సంచాలకుడు డాక్టర్ దామోదరనాయుడు తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్త వంటకం.. కర్ణాటక విధానంపై అధికారుల అధ్యయనం



హైదరాబాద్: తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాల్లో జొన్నతో చేసిన రొట్టెలు, ఇతర పోషకాహారం అందించనున్నారు. కర్ణాటకలోని విజయవంతమైన మోడల్‌ను అనుసరించి.. తెలంగాణలోనూ ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. మహిళా సంఘాలతో వీటిని తయారు చేయించి, ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ ఆలోచన. ఈ పథకం జొన్న సాగును ప్రోత్సహించి, రైతులకూ లబ్ధి చేకూర్చనుంది.తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార పంపిణీలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. ప్రస్తుతం ఇస్తున్న పోషకాహారంతో పాటు, కర్ణాటక తరహాలో జొన్నతో తయారు చేసిన రొట్టెలు, ఇతర ఆహార పదార్థాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ముఖ్యమంత్రి ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాలపై నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు సూచించారు. ఈ పథకం అమలు బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. వారితోనే జొన్న ఆధారిత ఆహార పదార్థాలను తయారు చేయించి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ చర్య మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తుంది.ప్రస్తుతం కర్ణాటకలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అనుబంధ పోషకాహార కార్యక్రమం కింద ఏడాదిలో 300 రోజులపాటు జొన్నతో తయారు చేసిన ఉప్మా, రొట్టె, లడ్డూలు, చిక్కీలు, కిచిడీ వంటివి అందిస్తున్నారు. ఈ విధానం అక్కడి పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో విజయవంతమైంది. కర్ణాటకలోని ఈ మోడల్‌పై అధ్యయనం చేసేందుకు త్వరలో తెలంగాణ స్త్రీ శిశు సంక్షేమ, పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారుల బృందాన్ని పంపనున్నారు. వారి తుది నివేదిక ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.జొన్నరొట్టెలను ప్రధానంగా మహిళలు, కౌమార బాలికలకు అందించే అవకాశం ఉంది. ఇతర జొన్న ఆధారిత పదార్థాలను పిల్లలకు పంపిణీ చేస్తారు. ఇది కేవలం పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా, స్థానికంగా లభించే ధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణలో జొన్న వినియోగం ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. ప్రస్తుతం వానాకాలంలో 50 వేల ఎకరాలు, యాసంగిలో 4 లక్షల ఎకరాల్లో జొన్న సాగు జరుగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో జొన్న ఆహారాన్ని ప్రవేశపెడితే జొన్నకు డిమాండ్ పెరిగి సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇది రైతులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కొత్త పథకం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార పంపిణీని మెరుగుపరచడమే కాకుండా మహిళా సాధికారతకు, వ్యవసాయ రంగానికి కూడా దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# అనంతపురంవాసులు ఇకపై బెంగళూరుకు ఈజీగా వెళ్లొచ్చు..

అమరావతి: అనంతపురం–బెంగళూరు మధ్య నడుస్తున్న రైలుకు ప్రయాణికుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. తక్కువ ధరలో ప్రయాణం ఉండటంతో అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లేందుకు ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. సాధారణ రోజుల్లో 500 మంది, వారాంతాల్లో 800 మంది వరకు ప్రయాణిస్తున్నారు. ఈ రైలు మార్గంలో 27 స్టేషన్లలో ఆగుతుండటంతో పల్లెటూళ్లకు వెళ్లేవారికి కూడా సౌకర్యంగా ఉంది. బెంగళూరు నుంచి అనంతపురం వచ్చే ప్రయాణికులు కూడా అధికంగా ఉంటున్నారు.ఏపీ నుంచి బెంగళూరుకు నడుస్తున్న రైలుకు డిమాండ్ పెరిగింది. అనంతపురం–బెంగళూరు మధ్య నడిచే రైలు (66559/66560)కు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గత నెల 4న అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లే ఈ రైలును ప్రారంభించారు. అంటే ఈ రైలు సేవలు ప్రారంభమై నెల రోజులు అయ్యింది. అనంతపురం నుంచి తక్కువ ధరలో ప్రయాణం ఉండటంతో ప్రయాణికుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. అనంతపురంలో వేచి ఉండి మరీ రైలులో వెళ్తున్నారు. మామూలు రోజుల్లోనే 500 మంది ప్రయాణిస్తుండగా, శని, ఆదివారాల్లో ఈ సంఖ్య 800 వరకు ఉంటోంది.గతంలో పుట్టపర్తి–బెంగళూరు మధ్య నడిచే రైలును (66559/66560) అనంతపురం వరకు పొడిగించిన సంగతి తెలిసిందే. ఈ బెంగళూరులో ఉదయం 8.35 గంటలకు బయలుదేరుతుంది.. మధ్యాహ్నం 1.55 గంటలకు అనంతపురం చేరుకుంటుంది. అక్కడి (అనంతపురం) నుంచి తిరిగి 2.10 గంటలకు బయలుదేరుతుంది.. రాత్రి 7.50 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. అయితే ఈ రైలు నడిచే సమయాలుఅనుకూలంగా లేవని మొదటా భావించారు.. మొదట్లో కానీ తక్కువ ధరలో బెంగళూరు వెళుతుండటంతో ప్రయాణికులు ఆసక్తి చూపిస్తున్నారు.అనంతపురం రైల్వే స్టేషన్లో రోజుకు 450 నుంచి 650 టికెట్లు అమ్ముడవుతున్నాయి. బెంగళూరు వెళ్లే ప్రయాణికులు మాత్రమే కాదు.. పుట్టపర్తి, పెనుకొండ, హిందూపురం వెళ్లేవారు కూడా ఈ రైలు ఎక్కుతున్నారు. బెంగళూరు నుంచి అనంతపురం వరకు రూట్‌లో మొత్తం 27 స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. ఈ క్రమంలో పల్లెటూర్లకు వెళ్లే వారికి కూడా ఎంతో సౌకర్యంగా ఉంది అంటున్నారు. దాదాపు 500 మంది వరకు బెంగళూరు, హిందూపురం, పెనుకొండ స్టేషన్ల నుంచి అనంతపురం వచ్చే ప్రయాణికులు ఉంటున్నారు.గత నెల వరకు అనం తపురం నుంచి బెంగళూరు వెళ్లేవారు ఇబ్బందిపడేవారు. హైదరాబాద్, కాచిగూడ, ముంబై, విజయవాడ నుంచి మాత్రమే బెంగళూరుకు రైళ్లు ఉన్నాయి. అయితే వాటిలో రిజర్వేషన్ సీట్లు దొరకడం కష్టంగా ఉంది. ఈ సమస్యను అధిగమించడానికి కొత్త రైలు ఉపయోగపడుతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి చాలా మంది బెంగళూరుకు వెళ్తుంటారు. వారికి కూడా ఈ రైలు ఎంతో అనుకూలంగా ఉంది.

# హైదరాబాద్‌లో విచిత్ర దొంగ.. డీమార్టులే టార్గెట్, ఆ ప్యాకెట్లు మాత్రమే చోరీ..!

హైదరాబాద్:దొంగతనాల్లో కొన్ని వింతగా అనిపిస్తాయి. హైదరాబాద్‌లోని సనత్‌నగర్ డీమార్ట్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. ఖరీదైన ఇలాచీ (యాలకులు) ప్యాకెట్లను దొంగిలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. డీమార్ట్‌లో ఇలాచీ ప్యాకెట్లు మాయమవుతుండటంతో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా.. దీపక్‌కుమార్ అనే వ్యక్తి ప్యాకెట్లను వాష్‌రూమ్‌లోకి తీసుకెళ్లి లోదుస్తుల్లో దాచుకుని వెళుతున్నట్లు గుర్తించారు. మళ్ళీ అదే ప్రయత్నం చేస్తుండగా.. సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ వింత దొంగతనం స్థానికంగా నవ్వులు పూయించింది.దొంగల్లో రకరకాలుంటారు. కొన్నిసార్లు వారు చోరీ చేసే విధానం, వస్తువులు నవ్వు తెప్పిస్తుంటాయి. 'వీటిని కూడా దొంగిలిస్తారా?' అన్నంత విచిత్రంగా వారి తీరు ఉంటుంది. సరిగ్గా అలాంటి వింత దొంగతనమే హైదరాబాద్ సనత్‌నగర్‌లో వెలుగు చూసింది. డీమార్ట్ షోరూంలో ఖరీదైన ఇలాచీ (యాలకులు) ప్యాకెట్లను దొంగిలిస్తున్న ఓ వ్యక్తిని సనత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు.ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్‌లోని డీమార్ట్‌లో ఇటీవల 100 గ్రాముల ఇలాచీ ప్యాకెట్లు తరచుగా మాయమవుతున్నట్లు సిబ్బంది గుర్తించారు. అనుమానం వచ్చి సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా.. ఒక వ్యక్తి ప్యాకెట్లను తీసుకుని వాష్‌రూమ్‌లోకి వెళ్లి, తన లోదుస్తుల్లో దాచుకుని బయటకు వెళుతున్న దృశ్యాలు కెమెరాలో రికార్డయ్యాయి. అదే రోజు సాయంత్రం అదే వ్యక్తి మళ్లీ డీమార్టుకు వచ్చి మరో రెండు 100 గ్రాముల ఇలాచీ ప్యాకెట్లను తీసుకొని దుస్తుల్లో దాచుకుంటుండగా డీమార్ట్ సిబ్బంది పట్టుకున్నారు. వెంటనే అతడిని పోలీసులకు అప్పగించారు.పోలీసుల విచారణలో ఆ వ్యక్తి తన పేరు దీపక్‌కుమార్ అని, కేటరింగ్ పనులు చేస్తుంటానని చెప్పాడు. ఇలాచీలు ఖరీదు ఎక్కువగా ఉండటంతో వాటిని దొంగిలిస్తున్నానని ఒప్పుకున్నాడు. ఇప్పటివరకు తాను 22 ఇలాచీ ప్యాకెట్లను తీసుకెళ్లినట్లు తెలిపాడు. దీపక్‌కుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు. ఈ వింత దొంగతనం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



ఇలాచీ ప్యాకెట్లు మాత్రమే దొంగతనం చేయటమేంట్రా అని నవ్వుకుంటున్నారు.కాగా, ఇటీవల ఏపీలోని విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఇటీవల ఓ విచిత్రమైన దొంగతనం ఘటన చోటుచేసుకుంది. దొంగతనానికి వెళ్ళిన ఓ వ్యక్తి మద్యం మత్తులో.. అసలు పనిని మరిచిపోయి దొంగతనానికి వచ్చిన ఇంట్లోనే నిద్రపోయాడు. సీర శ్రీనివాసరావు అనే దొంగ తాళం వేసి ఉన్న ఓ ఇంట్లోకి చొరబడ్డాడు. ఆ దొంగ మూడు రోజుల పాటు ఆ ఇంట్లోని వెండి, ఇత్తడి సామాన్లను అమ్ముకుంటూ ఆ డబ్బుతోనే మద్యం తాగుతూ అదే ఇంట్లో నిద్రిస్తున్నాడు. మూడ్రోజుల తర్వాత ఇంటి బయటకు వెళ్లిన ఇంటి యజమాని తిరిగి రావటంతో మనోడి బండారం బయటపడింది.


# తెలంగాణలో వాహనదారులకు షాక్.. దాదాపు 19 వేల డ్రైవింగ్ లైసెన్సులు రద్దు




హైదరాబాద్: డ్రంకెన్ డ్రైవ్, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారికి తెలంగాణ రవాణాశాఖ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో దాదాపు 19 వేల డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేసింది. ఈ మేరకు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ నివేదికను విడుదల చేసింది. ఇకపై వాహన రిజిస్ట్రేషన్, ఇతర సేవలను సులభతరం చేసేందుకు పొరుగు రాష్ట్రాల్లో మాదిరిగానే 'వాహన్' అప్లికేషన్‌ను అమలు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో రవాణా నిబంధనలను ఉల్లంఘిస్తూ, నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతున్న వారిపై రవాణాశాఖ కఠిన చర్యలు తీసుకుంటోంది. 2023 డిసెంబరు నుంచి 2025 జూన్ వరకు రాష్ట్రవ్యాప్తంగా 18,973 డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు రవాణాశాఖ శుక్రవారం విడుదల చేసిన ప్రగతి నివేదికలో వెల్లడించింది. మద్యం తాగి డ్రైవింగ్ చేయడం, అతి వేగం, మాదకద్రవ్యాలు సేవించి వాహనం నడపడం వంటి తీవ్ర ఉల్లంఘనలు ఈ సస్పెన్షన్లకు ప్రధాన కారణాలుగా అధికారులు వెల్లడించారు.ఇక ఇతర రాష్ట్రాల మాదిరిగా వాహన రిజిస్ట్రేషన్, ఇతర సేవలను సులభతరం చేయడానికి 'వాహన్' అప్లికేషన్‌ను అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ డిజిటల్ సేవలు ఆగస్టు చివరినాటికి ప్రారంభం కానున్నాయి. ఇది పౌరులకు రవాణా శాఖ సేవలను వేగంగా, సులువుగా పొందేందుకు వీలు కల్పిస్తుందని రవాణాశాఖ అధికారులు వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈవీ పాలసీ కింద పరిమితి లేకుండా 100 శాతం రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపులను అందిస్తోందన్నారు. 2024 నవంబరు 16 నుంచి 2025 జూన్ 30 వరకు 49,633 ఈవీలకు రూ.369.27 కోట్ల మేర మినహాయింపులు లభించినట్లు నివేదికలో వెల్లడించారు.తెలంగాణ వాహనాలకు రిజిస్ట్రేషన్ కోడ్ 'టీఎస్'ను 2024 మార్చి 15 నుంచి 'టీజీ'గా మార్చినట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి 13.05 లక్షల వాహనాలు 'టీజీ' కోడ్‌తో మార్చబడ్డాయన్నారు. డ్రైవింగ్ నైపుణ్యాన్ని మరింత పారదర్శకంగా, కచ్చితంగా పరీక్షించేందుకు 25 ద్విచక్ర వాహనాల ట్రాక్‌లు, 27 ఫోర్‌వీలర్, 5 భారీ వాహనాల ట్రాక్‌లను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లుగా మార్చేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. ఇది డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందన్నారు. వాహన ఉద్గారాలను పర్యవేక్షించడానికి కాలుష్య టెస్టింగ్ సెంటర్లను కేంద్రీకృత ఐటీ ఆధారిత వ్యవస్థతో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ఇది వాహన కాలుష్యాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించడానికి సహాయపడుతుందని రవాణా శాఖ అధికారులు తెలిపారు.

# ఏపీలో మరో కొత్త జిల్లా ఏర్పాటు.. ఆ ఐదు నియోజకవర్గాలు కలిపి, కీలక ప్రకటన

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్కాపురంను కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ప్రకటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.1,290 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 31 మండలాల్లోని 1,387 గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారం కానుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త జిల్లా ఏర్పాటుకాబోతోంది.. ఈ మేరకు స్వయంగా రాష్ట్ర మంత్రి కీలక ప్రకటన చేశారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామని ఎన్నికలకు ముందు కూటమి హామీ ఇచ్చిందని.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం.. మార్కాపురం జిల్లాను తీసుకొని వస్తామన్నారు మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి. కూటమి ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కట్టుబడి ఉంది అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రకాశం జిల్లాలో రూ.165 కోట్లతో సీసీ రోడ్ల, మురుగు కాలువలు నిర్మించామన్నారు. అలాగే ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి కీలకమైన వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా.. ఈ మేరకు తూర్పు ప్రకాశం ప్రాంతానికి రెండో విడత కింద తాగునీరందించాలి అన్నారు.2024 ఎన్నికల సమయంలో మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామని స్వయంగా



చంద్రబాబు ప్రకటించారు. మార్కాపురం ఎన్నికల ప్రచార సమయంలో జిల్లా అంశంపై హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పలు సందర్భాల్లో కొత్త జిల్లా ఏర్పాటు అంశం ప్రస్తావనకు వచ్చింది. కొత్త జిల్లా ఏర్పాటు సాధ్యాలపై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలు కలిపి కొత్త జిల్లాను ఏర్పాటు చేసే అవకాశం ఉందంటున్నారు.మరోవైపు పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం రూ.1,290 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మార్కాపురంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి, దర్శి, కొండపి, కందుకూరు నియోజకవర్గాల పరిధిలోని 31 మండలాల్లోని 1,387 గ్రామాలకు తాగునీటి సమస్య తీరనుంది. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు పవన్ కళ్యాణ్. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుందన్నారు. తాగునీటి ఇబ్బందులను గుర్తించామని.. ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలజీవన్ మిషన్ కింద ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు చెప్పారు..ఎంతోమంది మహానుభావులు పుట్టిన ప్రకాశం జిల్లా ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు పవన్ కళ్యాణ్. వెలిగొండ ప్రాజెక్టును గత ప్రభుత్వం పూర్తి చేయలేదని.. ఎన్నికల ముందు శిలాఫలకం వేసి ప్రజలను మోసం చేశారన్నారు. నిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వలసలు ఆగిపోయి, సమృద్ధిగా నీరు లభించే ప్రకాశం జిల్లా సాకారమవుతుందన్నారు. మార్కాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం భూములను ఆక్రమించిన వారి తరతరాలు కూడా మిగలకుండా పోతాయని హెచ్చరించారు. ప్రభుత్వం ఆలయ భూములకు రక్షణ కల్పించే బాధ్యతను తీసుకుంటుందన్నారు.

# ఎలారా ఇలా.! పైకి అదొక పైనాపిల్ లోడ్ ఆటో.. లోపల చెక్ చేయగా కళ్లు తేలేశారు



అమరావతి :గంజాయి, మత్తుపదార్థాలు యువత దరికి చేరకుండా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. కేటుగాళ్లు తెలివిమీరిపోయి.. పుష్ప స్టైల్‌లో యదేచ్ఛగా అక్రమ దందాను రాష్ట్ర సరిహద్దులు దాటించేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా గంజాయిని అక్రమ రవాణా చేస్తోన్న ఓ ముఠాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు పోలీసులు. పైకి పండ్ల బుట్టలను చూపించి.. ఖాకీలను బురిడీ కొట్టించాలనుకున్నారు. చివరికి ఊసలు లెక్కపెట్టారు. విజయవాడ బోర్డర్ ప్రాంతంలో ఓ చెక్‌పోస్ట్ పెట్టి.. వాహన తనిఖీలు చేస్తోన్న టాస్క్‌ఫోర్స్ అధికారులు.. అటుగా వచ్చే ఒక ఆటో మీద అనుమానం వేసింది. దాన్ని ఆపి చెక్ చేయగా.. బండి మొత్తం పైనాపిల్ బుట్టలు కనిపించాయ్.అయితే ఆ వాహనాన్ని నడిపే వ్యక్తుల వాలకం కొంచెం తేడాగా ఉండటంతో.. లోతుగా తనిఖీ చేయగా.. గంజాయి వాసన గుప్పుమంది. నిందితుల నుంచి 180 కేజీల గంజాయి ప్యాకెట్లను, మూడు మొబైల్స్, గంజాయి తరలింపునకు ఉపయోగించిన ఆటోను టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. అలాగే ఈ ఘటనలో అడ్డంగా బుక్ అయిన ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరు తూర్పుగోదావరి జిల్లా గోకవరం చెందినవారని.. మరో వ్యక్తి అల్లూరి జిల్లా ధారకొండకు చెందిన అతడని పోలీసులు తెలిపారు. ఏజెన్సీ వైజాగ్ ప్రాంతం నుంచి ఫైన్ ఆపిల్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసి దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో దాచినట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. అటు నింది తులలో ఒకరు గోకవరం పోలీస్ స్టేషన్ ఆనుకుని ఉన్న ఫ్రూట్స్ స్టాల్ వ్యాపారిగా అధికారులు కనిపెట్టారు. కాగా, ఈ ఘటనపై ముగ్గురు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏపీలో జులై 10న మెగా పండుగ.. రెడీ అవ్వమన్న మంత్రి లోకేష్!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యాశాఖను బలోపేతం చేయడం పైన, విద్యార్థుల చదువులపైన ఫోకస్ చేస్తుంది. ఈ క్రమంలో విద్య వ్యవస్థను మెరుగుపరచడం కోసం నడుంబిగించిన ఏపీ ప్రభుత్వం ఈనెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఒక మెగా పండుగను నిర్వహించడానికి ముహూర్తం ఫిక్స్ చేసింది.

మెగా పీటీఎం 2.0.. ముహూర్తం ఫిక్స్

తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాలలను మరింత బలోపేతం చేసేలా చర్యలు చేపడుతున్న కూటమి ప్రభుత్వం అందరి సమిష్టి కృషితో నాణ్యమైన విద్య, పాఠశాల విద్యార్థులకు అందుతున్న పథకాల అమలు లో పారదర్శకత ,అభివృద్ధి పనుల వేగవంతానికి దోహదం చేసేలా మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించనుంది.

మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో చర్చించే అంశాలివే

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు.

ఈ సమావేశంలో విద్యార్థులకు అందుతున్న విద్య, తరగతుల నిర్వహణ, వారికి అందిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు అందుతున్నటువంటి కిట్లు వంటి అనేక అంశాల పైన చర్చిస్తారు. పిల్లల హాజరు నమోదు, విద్యా సామర్థ్యాల పైన కూడా చర్చిస్తారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధిపై ఫోకస్

పిల్లల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వాములను చేసేలా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ తో సమన్వయం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు లాభం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఇవి అనివార్యం అని భావిస్తోంది. ఇక ఇదే విషయాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్ వెల్లడించారు.

గిరిజన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

విద్యార్థులకు పర్యావరణం పైన అవగాహన కల్పించాలని, పాఠశాలలలో ఎకో క్లబ్ లు ఏర్పాటు చేయాలని, మొక్కలను పరిరక్షించే విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్ట్ లు ఇవ్వాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల స్కూల్స్ కు కూడా మొబైల్ నెట్ వర్క్ అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పానన్నారు.గిరిజన విద్యార్థులు బడులకు వెళ్ళే దారులపై అధ్యయనం చెయ్యాలని చెప్పానన్నారు.

ఆగస్టు నాటికి డీఎస్సీ నియామక ఉత్తర్వులు

అవసరం అనుకున్న చోట్ల కొత్త భవనాలు నిర్మాణం చెయ్యాలని సూచించానని పేర్కొన్నారు. అంతేకాదు ఆగస్టు నాటికి డిఎస్సి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని, నైపుణ్య అభివృద్ధి శాఖ ద్వారా సెప్టెంబరులో నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

# వైసీపీలో చెవిరెడ్డి బాధ్యతలు ఆయన చేతికి




అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మరో కీలక నియామకం చోటు చేసుకుంది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆలూరు సాంబశివరారెడ్డి నియమితులు అయ్యారు. అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వెల్లడించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో అక్రమ కేసుల కారణంగా పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందుబాటులో లేనందున ఆయన స్థానంలో ఆలూరు సాంబశివారెడ్డిని నియమించినట్లు వివరించింది.ఈ మేరకు వైఎస్ఆర్సీపీ ఓ అధికారిక ప్రకకటన విడుదల చేసింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జైలు నుంచి విడుదల అయి, తిరిగి వచ్చేంత వరకూ ఆలూరు సాంబశివారెడ్డి తాత్కాలికంగా పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను పర్యవేక్షిస్తారని పార్టీ కేంద్ర కార్యాలయం ఈ ప్రకటనలో పేర్కొంది. ఆలూరు సాంబశివారెడ్డి సొంత జిల్లా అనంతపురం. ఆవిర్భావం నుంచి ఆయన వైఎస్ఆర్సీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తోన్నారు.మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. బెంగళూరు విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం రిమాండ్ లో ఉంటోన్నారు. విజయవాడ జిల్లా జైలులో విచారణను ఎదుర్కొంటోన్నారు. ఇదే కేసులో ఆయన అనుచరులు బాలాజీకుమార్ యాదవ్, నవీన్ కృష్ణ కూడా అరెస్ట్ అయ్యారు.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జైల్ అరెస్టును నిరసిస్తూ ఆయన సొంత నియోజకవర్గం చంద్రగిరిలో పార్టీ నాయకులు నిరసన ప్రదర్శనలను చేపడుతూ వస్తోన్నారు. తాజాగా యర్రావారిపాళెంలో నాయకులు, కార్యకర్తలురోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టుకుని కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు బోగి.. రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం..



హైదరాబాద్: మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం గూడ్స్ రైలు బోగి పట్టాలు తప్పడంతో పెను ప్రమాదం తప్పింది. కర్నూలు నుండి కాచిగూడ వెళ్లే రైలుకు ఈ ఘటన జరిగింది. దీనివల్ల చాలా రైళ్లు నిలిచిపోయాయి. ప్రయాణికులు స్టేషన్లలో చిక్కుకుపోయారు. వందే భారత్ రైలు కూడా వనపర్తిలో ఆగింది. రైల్వే అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేస్తున్నారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. రైళ్లు ఎప్పుడు తిరిగి నడుస్తాయో వేచి చూడాల్సిందే!తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఒక పెను ప్రమాదం తృటిలో తప్పింది. కర్నూలు నుండి కాచిగూడకు వెళ్తున్న ఒక గూడ్స్ రైలు బోగి పట్టాలు తప్పింది. సుమారు సాయంత్రం 7 గంటల సమయంలో సంభవించిన ఈ ఘటనతో ఆ మార్గంలో ప్రయాణించే అనేక ప్రధాన రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ సంఘటన కారణంగా వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి వివిధ రైల్వే స్టేషన్లలో నిరీక్షించాల్సి వచ్చింది. పట్టాలు తప్పిన ఈ బోగి కారణంగా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆయా స్టేషన్లలో నిలిచిపోయాయి.చెన్నై ఎక్స్‌ప్రెస్ డివిటిపల్లి వద్ద, హంద్రీ ఎక్స్‌ప్రెస్ అండ్ బెంగళూరు ఎక్స్‌ప్రెస్ జడ్చర్ల వద్ద, ప్యాసింజర్ రైలు గొల్లపల్లి వద్ద, గుంటూరు%-%ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్ దేవరకద్ర వద్ద, రైచూరు-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ కౌకుంట్ల వద్ద.. వీటితో పాటు.. ప్రతిష్టాత్మకమైన వందే భారత్ రైలు వనపర్తి వద్ద నిలిచిపోయినట్లు సమాచారం. ఈ రైళ్లు మాత్రమే కాకుండా.. ఈ మార్గంలో ప్రయాణించే అనేక ఇతర రైళ్లు కూడా వివిధ స్టేషన్లలో చిక్కుకుపోయాయి. దీంతో ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న తరుణంలో ఈ ఘటన జరగడం వారి ఇబ్బందులను మరింత పెంచింది. ఆహారం, నీరు వంటి కనీస సదుపాయాలు లేక చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ ఘటనపై వెంటనే స్పందించిన రైల్వే అధికారులు, పట్టాలు తప్పిన భోగిని తొలగించే పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. పగుళ్లు ఏర్పడిన పట్టాలను బాగుచేయడం, భోగిని తిరిగి ట్రాక్‌పైకి తీసుకురావడం వంటి క్లిష్టమైన పనులు సాగుతున్నాయి. రైళ్ల రాకపోకలు పూర్తిగా పునరుద్ధరించడానికి కనీసం మరో గంట సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ప్రమాదం కారణంగా రైల్వే మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టం, దానిని సరిచేయడానికి పట్టే సమయం, మరియు ప్రయాణికులకు కలిగిన అసౌకర్యంపై అధికారులు దృష్టి సారించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని రైల్వే అధికారులు తెలిపారు.

# పేదలకు ఇళ్ల పంపిణీ ముహూర్తం ఖరారు, దక్కేది వీరికే - నిబంధనలు..!



అమరావతి :ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్ల మంజూరు కు ముహూర్తం ఖరారు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పేదల ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించింది. ఇందుకు సంబంధించి అధికారులకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. పంపిణీ ముహూర్తం లోగా లక్ష్యంగా మేరకు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించింది. దీంతో, సుదీర్ఘ కాలంగా వేచి చూస్తున్న లబ్దిదారులు గృహప్రవేశాలు చేయనున్నారు

శ్రావణ మాసంలో : ఏపీ ప్రభుత్వం పేదలకు వచ్చే శ్రావణ మాసంలో పేదలతో గృహప్రవేశాలు చేయించాలని నిర్ణ యించింది. సీఎం చంద్రబాబు పేదల ఇళ్లను ప్రారంభించనున్నారు. అప్పటిలోగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఎన్నికల సమయం లో పేదలకు ఇంటి నిర్మాణం పైన ప్రభుత్వం హామీ ఇచ్చింది. గత 13 నెలల్లో 2.30 లక్షల గృహనిర్మాణాలు పూర్తయ్యాయి. రూఫ్?స్థాయిలో 87,000 ఇళ్లు ఉన్నాయి. లింటెల్ స్థాయిలో 1.2 లక్షల ఇళ్లు ఉండగా, బేస్?మెంట్?స్థాయిలో ఏమో 50,000 ఇళ్లు ఉన్నాయి. మిగతా వాటికి పునాదులు కూడా వేయలేదు. వాటిని కూడా పూర్తి చేయించడానికి అధికారులు ప్రణాళిక రూపొందించారు. దీంతో, ఇప్పుడు ముహూర్తం ఖరారు చేయటంతో అధికారులు నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు.

ఒక్కో ఇంటి కోసం : కేంద్ర ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణం కోసం ఒక్కో ఇంటికి రూ.1.50 లక్షల చొప్పున అంది ది. గ్రామీణ ప్రాంతాల్లో వారికి ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 1000 చెల్లిస్తోంది. ఇదికాకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, ఆదివాసీ గిరిజను రూ.లక్ష అదనపు సహాయం అందిస్తున్నారు. ఇప్పటికే సుమారుగా లక్ష మంది లబ్ధిదారులకు రూ.300 కోట్ల వరకు మంజూరు చేసింది. వారిలో 50 వేల మంది ఇళ్ల నిర్మాణాన్ని పునఃప్రారం చినట్లు అధికారులు గుర్తించారు.ప్రభుత్వం అదనపు సహాయం అందించినప్పటికీ నిర్మాణం ఎందుకు చేపట్టలేదో మిగిలిన వారి నుంచి ఆరా తీస్తున్నారు.

నిబంధనలు : అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున భూమిని అందించే అంశంపై ఇప్పటికే ప్రభుత్వం మార్గదర్శకాలు ఖరారు చేసింది. కేయించిన ప్లాట్లకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ జారీ చేస్తుందని ఉత్తర్వులో వెల్లడించారు. ఈ కన్వేయన్స్ డీడ్ 10 సంవత్సరాల వ్యవధితో ఫ్రీ హోల్డ్ హక్కులను అందిస్తుందని స్పష్టం చేశారు. జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉచిత ఇళ్ల పట్టా ఇచ్చేలా విధివిధానాలను రూపొందిం రు. ఇంటి పట్టా ఇచ్చిన రెండు సంవత్సరాల లోగా గృహ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. బీపీఎల్ కుటుంబాలకు దిగువ ఉన్నవారికి మాత్రమే ఇంటి స్థలం ఇవ్వనున్నారు.

# అమరావతి నీళ్లలో ఎయిర్ పోర్ట్ ! తల్లికి వందనంతో కుటుంబాల్లో చిచ్చు-చింతా మోహన్ షాకింగ్..!



అమరావతి : ఏపీ రాజకీయాలపై, ప్రభుత్వాలపై తనదైన శైలిలో విమర్శలు చేసే నేతల్లో ఒకరైన మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. అమరావతి, కుప్పం, భోగాపురంలో కొత్త ఎయిర్ పోర్టులు కట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం కుటుంబాల్లో చిచ్చురేపుతోందని ఆయన విమర్శించారు.విజయవాడలో విమానాశ్రయం ఉండగా.. 30 కిలోమీటర్ల దూరంలో అమరావతిలో మరో విమానాశ్రయం ఎందుకని చింతా మోహన్ ప్రశ్నించారు. నీళ్లల్లో విమానాశ్రయం కట్టాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారన్నారు. అమరావతిలో విమానాశ్రయం కట్టేందుకు టెక్నికల్ ఫీజు బులిటి లేదని ఇంజనీర్లే చెప్పారని గుర్తుచేశారు. తిరుపతిలో ఒక విమానాశ్రయం ఉందని, వైజాగ్ లో మరో విమానాశ్రయం ఉందని, కుప్పంలో పేదరికం విపరీతంగా ఉన్నదని, పల్లెలకు బస్సు సౌకర్యం కూడా సరిగ్గా లేదని చంద్రబాబుకు తెలిపారు.మూడు పూటల్లో ఒక్క పూట కూడా భోజనం చేయలేని నిరుపేదలు కుప్పంలో 50 శాతం ఉన్నారన్నారు. అత్యంత పేదరికం ఉన్న కుప్పంలో విమానాశ్రయం ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఒక్కడికే రాను, పోను, కుప్పం విమానాశ్రయం కట్టాలనుకుంటున్నారని చింతా మోహన్ ఆక్షేపించారు. 500 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. 5 వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించి అమరావతిలో విమానాశ్రయం కట్టడం వేస్ట్ అన్నారు. శ్రీకాకుళంలో వేలాదిమంది కూటిక లేక, తిరుపతిలో కూలి పనులకు వెళ్తున్నారని, శ్రీకాకుళం వాసులకు కావాల్సింది ఉపాధి హామీ పథకం అన్నారు. విశాఖలో ఎయిర్ పోర్ట్ ఉండగా, భోగాపురంలో మరో విమానాశ్రయం ఎందుకన్నారు.మరోవైపు తల్లికి వందనం పథకం భార్యాభర్తల మధ్య తగాదా పెడుతోందని చింతా మోహన్ ఆరోపించారు. తల్లికి వందనం డబ్బులు బ్రాందీ షాపులకు వెళ్తోందన్నారు. విద్యార్థులకు డబ్బులు ఉపయోగపడటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థి, విద్యార్థినులు చదువుకునే పాఠశాల, కళాశాలలకే నేరుగా డబ్బులు జమ అయ్యేదని, విద్యార్థులకు జరుగుతున్న నష్టాన్ని గమనించి, ప్రభుత్వం విద్యార్థులు చదువుకునే కళాశాలల ఖాతాల్లోకి డబ్బులు వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఏపీలో ప్రజాస్వామ్యం అధ్వానంగా ఉందని చింతా మోహన్ ఆరోపించారు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలను కూడా గౌరవించే కలుపుకుని వెళ్ళామని, కూటమి ప్రభుత్వంలో మైక్ పర్మిషన్ ఇవ్వడానికి నెలలు తరబడి నాన్చుతున్నారని విమర్శించారు. ఐదు నిమిషాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మైక్ పెర్మిషన్లు ఇచ్చిందన్నారు. నెల్లూరులో జగన్ పర్యటనకు హెలికాప్టర్అనుమతి ఎందుకు ఇవ్వలేదని చంద్రబాబు ప్రభుత్వాన్ని చింతా ప్రశ్నించారు. ప్రతిపక్షాలను కలుపుకొని వెళ్లాలన్న ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదన్నారు.

# Fire Erupts at Karol Bagh's Vishal Mega Mart; 1 Person Suspected Missing

A fire broke out on the second floor of a shopping complex in central Delhi's Karol Bagh area on Friday evening, prompting a massive response from emergency services. The incident occurred at the Vishal Mega Mart outlet on Padam Singh Road, which houses a variety of grocery and fabric items.The Delhi Fire Service (DFS) received the call at 6:44 PM and immediately deployed 13 fire tenders to the scene. No injuries have been officially reported yet, but police suspect that one person may be missing.s of late Friday night, firefighting and rescue operations were still underway. Delhi Police, DFS, and disaster response teams are jointly conducting a floor-by-floor search inside the four-storey building."The fire was mainly confined to the second floor, where cloth and packaged goods were stored. The rest of the building is being checked thoroughly," said a DFS official.The entire area around the complex has been cordoned off. Investigators say the cause of the fire has not yet been determined, and a forensic examination may follow.Ramaphosa Dares to Bet Trump -'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of All

According to initial police reports, the fire erupted in a densely stocked section of the complex. Shoppers and staff were quickly evacuated. Authorities are reviewing CCTV footage to determine the origin and spread of the fire."This is a Vishal Mega Mart outlet where grocery and fabric items are sold. The fire was confined mainly to the second floor," Delhi Police said in a statement.A DFS spokesperson added, "Search teams are currently combing the site for any possible trapped persons. No casualties have been confirmed, but we're not ruling out the possibility."

Just a day earlier, on Thursday, a separate fire incident was reported in a transformer near the Trauma Centre at AIIMS Delhi. That blaze, reported at 3:34 PM, was brought under control by DFS teams using eight fire tenders within 30 minutes. No injuries occurred in that case.

## 'Awaj Marathicha' Rally Brings Uddhav And Raj Thackeray Together After Two Decades



In a significant political development, Shiv Sena (UBT) chief Uddhav Thackeray and Maharashtra Navnirman Sena (MNS) president Raj Thackeray are set to share the stage for the first time in two decades at a joint rally titled "Awaj Marathicha" (Voice of the Marathi), being held at the NSCI Dome in Worli today.The rally marks a symbolic reunion of the estranged cousins, long considered rivals in Maharashtra politics. Their coming together has been catalyzed by a shared victory-the Maharashtra government's rollback of the controversial policy mandating Hindi as a compulsory third language in primary schools. The policy had triggered widespread protests, especially from Marathi cultural and political circles, ultimately forcing the state to retract the decision.The event is being held to celebrate this reversal, with both leaders emphasizing Marathi pride, language, and identity. It is expected to attract a wide and diverse audience, including Marathi writers, poets, educators, and prominent cultural personalities. The rally aims to showcase unity in defense of the Marathi language and culture, sending a clear message ahead of the upcoming local body elections later this year.Notably, both parties have decided not to use their official election symbols at the rally. The emphasis, leaders say, is on a broader cultural cause rather than party politics.Political Undertones and Strategic Positioning

While the event is framed as a cultural celebration, political observers see deeper strategic implications. The joint appearance is widely viewed as an effort to consolidate Marathi voters and reshape the political landscape in Maharashtra. The renewed camaraderie between the Thackeray cousins could potentially open the door for future cooperation in state politics.Despite being invited, the Congress and NCP are unlikely to attend the rally, signaling some political hesitations. Meanwhile, the BJP and the Shiv Sena faction led by Chief Minister Eknath Shinde have downplayed the significance of the event, accusing it of being more about political optics than genuine cultural solidarity.

A Potential Turning Point

This rare public show of unity between Uddhav and Raj Thackeray comes nearly 20 years after their split, which led to the formation of the MNS in 2006. While both have remained major players in Maharashtra's regional politics, they have rarely acknowledged each other publicly, let alone appeared on the same platform.Today's "Awaj Marathicha" rally may mark a new chapter in their political journey, as both leaders attempt to reconnect with Marathi voters and assert their relevance amid shifting alliances and emerging challenges in state politics.

## Nipah Virus Returns: 38-Year-Old Woman Tests Positive in Kerala's Palakkad




A 38-year-old woman from Nattukkal in Kerala's Palakkad district has been diagnosed with the Nipah virus. She is receiving treatment at a private hospital in Perinthalmanna, Malappuram district. Health officials have heightened surveillance and designated specific areas as containment zones to curb the spread of the virus.The woman's samples were sent to the National Institute of Virology in Pune for confirmation. Muhammed Saleem KP, president of the local panchayat, confirmed her positive test result. He stated that ward number 8 and parts of other wards within a three-kilometre radius have been declared containment zones.

Containment Measures and Contact Tracing

District health authorities have identified locations the woman visited before testing positive. They are tracing her contacts to prevent further transmission. An official mentioned that around 100 individuals might be high-risk contacts of the infected patient.State health minister Veena George shared that protocols for handling Nipah virus cases were already in place in Malappuram, Palakkad, and Kozhikode districts. "As part of the protocols, 26 teams have been formed in each region for contact tracing, monitoring symptoms of quarantined people and informing the public," she said.

Nipah Virus: A Persistent Threat

The Nipah virus originates from fruit bats and animals like pigs. It can cause severe brain-swelling fever in humans. The World Health Organisation classifies it as a priority pathogen due to its epidemic potential. There is no vaccine or specific treatment available yet.Symptoms include fever, headache, cough, sore throat, vomiting, and disorientation. The mortality rate ranges from 40% to 75%. Kerala has faced recurring outbreaks since 2018. In that year alone, 17 people died during an outbreak.

Past Outbreaks in Kerala

In 2019, only one case was reported, and the patient recovered. A 12-year-old boy succumbed to the infection in 2021. The outbreak in 2023 resulted in eight confirmed cases with two fatalities. In 2024, two deaths occurred due to the virus.Most recently, a 42-year-old woman tested positive for Nipah virus in May this year but recovered successfully. Despite these challenges, health officials continue to implement measures to control future outbreaks effectively.

## No Alliance With Ideological Enemy BJP, Announces Vijay As TVK Declares Him CM Candidate




Actor and Tamilaga Vettri Kazhagam chief Vijay on Friday announced that his party will not have an alliance either with his ideological enemy, the BJP nor the political adversary, the DMK.He stated that his political stance does not align with either the Dravida Munnetra Kazhagam (DMK) or the All India Anna Dravida Munnetra Kazhagam (AIADMK).

What Vijay Said?

At Tamilaga Vettri Kazhagam's (TVK) State Executive Committee meeting, actor and party chief Vijay said, "TVK-headed alliance would always be against DMK and BJP. There is no room for compromise in this. This State Executive Committee Meeting strongly register this...We are Tamilaga Vettri Kazhagam which is not DMK or AIADMK to encourage alliance with BJP for some selfish political gains."Actor Vijay's Tamilaga Vettri Kazhagam (TVK) State Executive Committee Meeting was held at the party HQ in Chennai.At the meeting, Vijay said, "No direct or indirect alliance with ideological enemy and separatists. BJP divides people based on religion and encourages division among people to enjoy political gain. Their such poisonous attempts could work anywhere but never in Tamil Nadu."Vijay's remarks have sparked discussions among political circles, especially as Tamil Nadu gears up for the 2026 elections.

Many are curious about his future political moves, given his popularity and influence in the state. The actor's clear rejection of a BJP alliance suggests he is charting an independent course.In recent months, there have been efforts from the NDA to woo Vijay. The BJP had shown interest to join hands with the actor. However, his current statement has put an end to the alliance debate.Also several resolutions were taken. One resolution stated, "Electoral revision in poll-bound states is an effort to reduce the votes of minorities and this should be stopped. The ECI has decided to conduct intensive electoral revision in assembly election-bound states and it is highly suspicious that the BJP is trying to reduce the minority voters and to increase their voters which is against democracy. This State Executive Committee meeting strongly condemns this."

# BJP National President: Will Saffron Party Appoint Its First Woman Chief? Two Women Leaders Top the List



The Bharatiya Janata Party (BJP) is in the final stages of electing new state unit presidents, a process that will lead to the appointment of the next BJP national president, replacing JP Nadda. Internal elections, which began last year, have already seen over 10 new state chiefs appointed across 28 states and Union Territories.BJP National President Will the Saffron Party Appoint Its First Woman Chief Two Women Leaders Top the List

JP Nadda, who is currently the Union Health Minister, has served as BJP's national president since 2020. His tenure was extended in 2023 to help lead the party through the 2024 Lok Sabha elections. Sources say that the election of the new BJP national president will take place after internal polls conclude in key states like Uttar Pradesh, Gujarat, Karnataka, Delhi, and Haryana.

BJP May Appoint First Woman National President

According to political insiders, the BJP is considering appointing a woman as its national president for the first time. The move is seen as a strategic effort to strengthen its appeal among women voters and align with its push for women's empowerment.Nirmala Sitharaman, the current Finance Minister, is emerging as a top contender for BJP national president. She has held key positions in the Modi government, including Finance and Defence portfolios. Her southern roots, especially from Tamil Nadu, could help the party expand its presence in the region. Her recent meeting with JP Nadda and BJP general secretary BL Santhosh at the party headquarters has fueled speculation.

2. Daggubati Purandeswari: Voice from Andhra Pradesh

Former Andhra Pradesh BJP chief Daggubati Purandeswari is another frontrunner for the post. A seasoned leader, she was part of Operation Sindoor, a government delegation that represented India's anti-terrorism efforts in the UK, EU, Germany, France, and Denmark.

3. Vanathi Srinivasan: Rising Star in BJP

Vanathi Srinivasan, who led the BJP Mahila Morcha, also features in the list of possible successors. She won the Coimbatore South assembly seat in 2021 by defeating actor-politician Kamal Haasan. Associated with the BJP since 1993, she joined the Central Election Committee in 2022 and is viewed as a grassroots leader with national potential.

Why Is BJP Eyeing a Woman President?

The BJP has seen rising support from women voters in recent elections. Political observers believe appointing a woman BJP president would reflect the party's growing focus on women empowerment and resonate with voters across India.The move also aligns with the Women's Reservation Bill passed in 2023, which mandates 33% reservation for women in the Lok Sabha and state legislative assemblies. A woman BJP president would reinforce the party's commitment to gender equality and inclusive leadership.

What Happens Next?

The BJP's leadership change is expected after the completion of pending state unit elections. With Nirmala Sitharaman, Daggubati Purandeswari, and Vanathi Srinivasan being discussed as serious contenders, the party may be on the brink of creating history by appointing its first-ever woman national president.

# Mumbai's Seaside Promenade To Welcome Public From July 15 With Two Key Stretches



Mumbai's much-anticipated Coastal Road seaside promenade will officially open to the public on July 15, 2025. This public space, part of the larger Mumbai Coastal Road Project, will initially include two completed sections: a 2.75 km stretch between Tata Garden and Haji Ali, and another 2.5 km stretch from Lovegrove Nullah (Worli Gutter) to B.M. Thackeray Chowk, totaling 5.25 km in the first phase.The full promenade, planned to run 7.5 km from Breach Candy to Worli, will be developed and opened in phases over the next two and a half years.Mumbai s Seaside Promenade To Welcome Public From July 15 With Two Key StretchesTo maintain cleanliness along the large promenade, the Brihanmumbai Municipal Corporation (BMC) will deploy five mechanical sweeping machines-three large and two small-on a daily basis. Manual cleaning was deemed impractical due to the promenade's length and anticipated visitor numbers.In terms of sanitation, four temporary bio-toilets will be installed for a period ranging from six months to one year. These facilities will be placed near Amarsons Garden (Breach Candy), Mahalaxmi, and two locations in Worli, following a site inspection conducted in late June. The toilets are designed to blend with the environment and have been chosen due to the current absence of sewage infrastructure in the area.Visitors can look forward to a range of amenities, including jogging tracks, dedicated cycling lanes, green patches, and seating zones, making the promenade a functional space for both regular commuters and those seeking recreation.

Development and Maintenance Plans:


Reliance Industries Limited (RIL) has been entrusted with the development of 53 hectares of reclaimed open space along the Coastal Road. Landscaping and public facilities in this area will be built and maintained through RIL's Corporate Social Responsibility (CSR) contributions.The partial opening of the promenade marks a major milestone in Mumbai's broader initiative to enhance its coastline, expand public access, and upgrade civic amenities.

# Thackeray Family Reunion



At a massive joint rally held in Worli, Mumbai, Maharashtra Navnirman Sena (MNS) chief Raj Thackeray made a striking remark, crediting BJP leader and Chief Minister Devendra Fadnavis for reuniting him with his estranged cousin, Shiv Sena (UBT) chief Uddhav Thackeray, after two decades of separation."Uddhav and I are coming together after 20 years... What Balasaheb Thackeray couldn't do, what thousands of others couldn't do-Devendra Fadnavis has managed to do," Raj declared in Marathi, drawing loud applause from the crowd. The cousins had parted ways politically while Bal Thackeray was still alive, after the Sena patriarch chose Uddhav as his political successor over Raj.The joint appearance of the two Thackerays was held under the banner of "Marathi pride," a theme strongly associated with Bal Thackeray's political legacy. The timing of their reunion coincides with widespread backlash against the Maharashtra government's now-withdrawn decision to introduce Hindi as a mandatory third language in schools."Why is Hindi being forced on our children?" Raj questioned, slamming the BJP-led government's language policy. Uddhav, speaking after him, expressed solidarity on the issue: "When it comes to language, Raj, I, and everyone here are united."Uddhav also addressed criticism regarding their parties' aggressive tactics. "Yes, we are goons. If being goons means fighting for justice, then we are ready to do goondagiri," he said defiantly, in reference to allegations of MNS and Shiv Sena workers confronting street vendors and others for not speaking Marathi.Raj Thackeray emphasized the street-level strength of their movements, contrasting it with the BJP's institutional power: "Your power lies in the legislature. Ours is on the street," he said. He claimed the public backlash forced the government to roll back its language policy, pointing out that the decision had been made without consulting education experts. "Just because you have power, you think you can impose things," Raj added.Taking a swipe at states ruled by BJP where Hindi is the primary language, Raj stated, "Hindi-speaking states remain economically backward. Their people are migrating to non-Hindi-speaking regions. Why hasn't Hindi helped them progress?"On the controversial third-language issue, he alleged it was just the beginning: "They were testing the waters. If the Hindi decision had gone unopposed, the next step would have been to attempt separating Mumbai from Maharashtra."Leaders from both factions were visibly elated during the rally. Shiv Sena (UBT) spokesperson Anand Dubey told ANI, "This is a golden moment. After many years, both Thackerays-two powerful names in Maharashtra politics-have come together. Not for political gain, but for the honour of Maharashtra."







# జో రూట్ మళ్లీ నంబర్ 1.. టాప్ 5లో సత్తా చాటిన యువ సంచలనం!



ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జో రూట్ మరోసారి నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోగా.. హ్యారీ బ్రూక్, కేన్ విలియమ్సన్, యశస్వి జైస్వాల్, స్టీవ్ స్మిత్ కూడా టాప్-5లో తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఈ జాబితాలో మొదటిసారిగా ప్రవేశించారు. ఇటీవల అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన టాప్ ఐదు టెస్ట్ బ్యాటర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. .

**1.జో రూట్**

ఇంగ్లండ్ అనుభవజ్ఞుడైన బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో తన స్థాయి వేరని మరోసారి నిరూపించుకున్నాడు. జో రూట్ 889 రేటింగ్ పాయింట్లతో ఐసీసీ ర్యాంకింగ్‌లో మొదటి స్థానాన్ని దక్కించుకున్నాడు. 2024లో పాకిస్తాన్‌తో ముల్తాన్ టెస్ట్‌లో జో రూట్ అద్భుతంగా రాణించి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానానికి చేరుకున్నాడు. జో రూట్ టెక్నిక్, అనుభవం తనను ప్రపంచ స్థాయి బ్యాటర్లలో ఒకరిగా నిలబెట్టాయి. ప్రస్తుతం జో రూట్ ఇంగ్లండ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతున్నాడు.

**2.హ్యారీ బ్రూక్**

భారత్ తో ప్రస్తుతం జరుగుతున్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన చేస్తోన్న యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ తన స్థిరమైన, దూకుడైన ఆటతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. హ్యారీ బ్రూక్ 874 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానానికి చేరుకున్నాడు. 2024లో వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్‌లో ఆయన అద్భుతమైన బ్యాటింగ్ హ్యారీ బ్రూక్‌ను ఈ స్థాయికి చేర్చింది. హ్యారీ బ్రూక్ ఇంగ్లండ్ టెస్ట్ బ్యాటింగ్‌కు కొత్త ఊపునిచ్చాడు.

**3.కేన్ విలియమ్సన్**

న్యూజిలాండ్ గొప్ప బ్యాటర్ కేన్ విలియమ్సన్ 867 రేటింగ్ పాయింట్లతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్‌లో మూడో స్థానంలో ఉన్నాడు. 2021లో పాకిస్థాన్ జట్టుతో క్రైస్ట్‌చర్చ్ టెస్ట్‌లో 919 కెరీర్ బెస్ట్ రేటింగ్‌కు చేరుకున్న విలియమ్సన్ తన ప్రదర్శన ద్వారా నిరంతరం తనను తాను నిరూపించుకున్నాడు. ప్రశాంత స్వభావం, దృఢమైన టెక్నిక్ కేన్ విలియమ్సన్ అతిపెద్ద బలం.

**4.యశస్వి జైస్వాల్**

భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ చరిత్ర సృష్టిస్తూ, మొదటిసారిగా ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లోని టాప్-5లో ప్రవేశించాడు. యశస్వి జైస్వాల్ 851 రేటింగ్ పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. 2024లో ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ టెస్ట్‌లో ఆయన అద్భుతమైన ప్రదర్శన, 854 కెరీర్ హై రేటింగ్ జైస్వాల్‌కు ఈ స్థానాన్ని సంపాదించిపెట్టింది. ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో యశస్వి జైస్వాల్ అద్భుతమైన సెంచరీ సాధించి తనను తాను నిరూపించుకున్నారు. భారత టెస్ట్ బ్యాటింగ్‌లో సుదీర్ఘ ఇన్నింగ్స్‌లు ఆడగల ఆటగాడని జైస్వాల్ చూపించాడు.

**5.స్టీవ్ స్మిత్**

ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 816 రేటింగ్ పాయింట్లతో ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. స్టీవ్ స్మిత్ కెరీర్-హై రేటింగ్ 947గా ఉంది, ఇది 2018లో డర్బన్‌లో దక్షిణాఫ్రికాతో ఆడిన మ్యాచ్‌లో వచ్చింది. స్టీవ్ స్మిత్ రేటింగ్ ఇటీవల తగ్గినప్పటికీ, ఆయన టాప్-5లో నిలిచారు. స్టీవ్ స్మిత్ అనుభవం, స్థాయి ఆయనను నేటికీ ప్రపంచంలోని అత్యుత్తమ టెస్ట్ బ్యాటర్లలో ఒకరిగా నిలబెడుతుంది.

# ఉత్కంఠ పోరులో భారత్ పరాజయం

ఇంగ్లాండ్ జట్టుతో లండన్ వేదికగా జరిగిన మూడో టీ20లో భారత మహిళల జట్టు పరాజయాన్ని చవిచూసింది. చివరి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన ఉత్కంఠ పోరులో భారత్‌పై ఇంగ్లాండ్ పైచేయి సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుపై ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఓపెనర్లు సోఫియా డంక్లీ 75 పరుగులు, వ్యాట్ హాడ్జ్ 66 పరుగులతో అద్భుతంగా రాణించారు. భారత బౌలర్లలో అరుంధతీ రెడ్డి, దీప్తి శర్మలు తలో 3 వికెట్లు పడగొట్టగా.. శ్రీ చరణి 2, రాధా యాదవ్ ఒక వికెట్ తీశారు.ఆ తర్వాత 172 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన టీమిండియా 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 166 పరుగులు మాత్రమే చేసింది. చివరి 2 ఓవర్లలో టీమిండియా విజయానికి 20 పరుగులు అవసరం కాగా.. 19వ ఓవర్లో 8 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్‌లో టీమిండియా విజయానికి 12 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో హర్మన్ ప్రీత్ కౌర్ ఉండడంతో విజయం భారత్‌దే అని అంతా భావించారు. కానీ చివరి ఓవర్ వేసిన ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ అద్భుతంగా బౌలింగ్ చేసి తొలి 5 బంతుల్లో 6 పరుగులు మాత్రమే ఇచ్చింది. చివరి బంతికి 6 రన్స్ అవసరం కాగా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ క్యాచ్ ఔటైంది. ఈ క్రమంలో భారత్ 5 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.

# ‘3 బీహెచ్‌కే’ మూవీ రివ్యూ

**నటీనటులు: సిద్దార్థ్- శరత్ కుమార్- దేవయాని- మీథా రఘునాథ్- యోగిబాబు- చైత్ర తదితరులు**
**సంగీతం: అమృత్ రామ్ నాథ్**
**ఛాయాగ్రహణం: దినేష్ కృష్ణన్- జితిన్**
**మాటలు: రాకేందు మౌళి**
**నిర్మాత: అరుణ్ విశ్వ**
**కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: శ్రీ గణేష్**




**ఒకప్పుడు తెలుగులో పెద్ద పెద్ద హిట్లు కొట్టి.. ఆ తర్వాత వరుస ఫ్లాపులతో కనుమరుగైపోయిన తమిళ నటుడు సిద్దార్థ్. కొన్నేళ్లుగా తమిళంలోనే సినిమాలు చేస్తూ వాటి అనువాదాలతో తెలుగు ప్రేక్షకులను పలకరిస్తున్నాడు. కానీ సరైన ఫలితం దక్కలేదు. కానీ తన కొత్త చిత్రం ‘3 బీహెచ్కే’ మాత్రం ట్రైలర్ తో అంచనాలు పెంచింది. మరి సినిమా ఆ అంచనాలకు తగ్గట్లే ఉందా? తెలుసుకుందాం పదండి.**

**కథ:**

వాసుదేవన్ (శరత్ కుమార్) ఒక మధ్య తరగతి వ్యక్తి. చిన్న ఉద్యోగం చేస్తూ భార్య ఇద్దరు పిల్లలతో జీవితాన్ని సాగిస్తున్న అతడికి సొంతంగా ఒక ఇల్లు కొనుక్కోవడం కల. అందుకోసం ప్రతిసారీ ప్రయత్నం చేయడం.. అంతా ఓకే అనుకున్నాక ఏదో ఒక అడ్డంకి వచ్చి ఆ కల తీరకపోవడం.. ఇలాగే ఏళ్లకు ఏళ్లు గడిచిపోతాయి. కొడుకు ప్రభు (సిద్దార్థ్) ఎదిగి వచ్చాక అయినా ఆ కల నెరవేరుతుందనుకుంటే అది జరగదు. ఓవైపు కోరుకున్న ఉద్యోగం చేయట్లేదనే అసంతృప్తి ప్రభును వెంటాడుతుంటే.. మరోవైపు వాసుదేవన్ కూతురి వైవాహిక జీవితంలో ఇబ్బందులు తప్పవు. ఇన్నిసమస్యల మధ్య సొంత ఇంటి కలను పక్కన పెట్టేస్తాడు వాసుదేవన్. మరి వీళ్లందరి సమస్యలు తీరాయా లేదా.. ఇంతకీ వీరి సొంతింటి కల ఏమైంది.. అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:**

ఒకప్పుడు వైవిధ్యమైన కథలకు.. ప్రయోగాత్మక చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉండేది తమిళ సినీ పరిశ్రమ. కానీ గత దశాబ్ద కాలంలో అక్కడి సినిమాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. మూస చిత్రాలతో విసుగెత్తించేస్తున్నారు అక్కడి దర్శకులు. ఐతే తమిళ సినిమాలు పూర్తిగా గాడి తప్పుతున్న దశలో కొందరు యువ దర్శకులు.. ఫీల్ గుడ్ సినిమాలతో కొంత ఉపశమనాన్ని అందిస్తున్నారు. గుడ్ నైట్.. కుటుంబస్థాన్.. టూరిస్ట్ ఫ్యామిలీ లాంటి చిత్రాలు ‘స్లైస్ ఆఫ్ లైఫ్’ కథలతో ప్రేక్షకులను కదిలించాయి. మధ్య తరగతి మనుషుల జీవితాలను తరచి చూస్తూ.. వారి ఆశలు ఆకాంక్షల చుట్టూ కథనాన్ని నడిపిస్తూ.. అంతిమంగా ఒక జీవిత పాఠాన్ని నేర్పడానికి ప్రయత్నించిన కథలు ఇవి. ఈ కోవలోనే ‘3 బీహెచ్‌కే’ కూడా తెరకెక్కింది. ఐతే టైటిల్.. ట్రైలర్ చూస్తేనే ఇది ఎలాంటి సినిమానో ఒక అంచనా వచ్చేస్తుంది. సినిమాలో అంతకుమించి కొత్తగా సర్ప్రైజులేమీ ఉండవు. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉన్నా.. కొన్ని మూమెంట్స్ హృద్యంగా అనిపించినా.. తెలిసిన కథే కథా చూస్తున్నాం అనే ఒక మోనాటనస్ ఫీలింగ్ కలిగిస్తుందీ సినిమా. కాకపోతే సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి ఒక మధ్య తరగతి కుటుంబం చేసే పోరాటం చుట్టూ తిరిగే కథ కాబట్టి.. ఎక్కువమంది ఈ కథతో రిలేట్ చేసుకునే అవకాశముండడం దీనికి ఉన్న ప్లస్.

సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉండే వర్గం.. మధ్యతరగతి వారే. వాళ్లందరికీ ‘సొంత ఇల్లు’ అనేది పెద్ద ఎమోషన్. ఇల్లు ఉన్న వారికీ అది ప్రత్యేకం. ఇక దాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఏళ్ల తరబడి కష్టపడేవాళ్లకు దాంతో ఉండే ఎమోషన్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ పాయింట్ మీద కథను ఎంచుకోవడంలోనే రైటర్ కమ్ డైరెక్టర్ శ్రీ గణేష్ సగం విజయం సాధించేశాడు. ఈ పాయింట్ చుట్టూ కథా విస్తరణ కూడా సరిగా జరిగి ఉంటే.. కొన్ని సర్ప్రైజులను జోడించి ఉంటే.. ‘3 బీహెచ్‌కే’ ఒక ప్రత్యేకమైన సినిమాగా నిలిచేది. కానీ ప్రేక్షకులను ఏమాత్రం ఆశ్చర్యపరచని విధంగా.. చాలా రొటీన్ గా సాగిపోయే ఎపిసోడ్ల వల్ల ‘3 బీహెచ్‌కే’ చాలా వరకు సాధారణంగానే అనిపిస్తుంది. ఇల్లు కొనడానికి సన్నాహాలు చేసుకోవడం.. అంతలోనే ఏదో ఒక అడ్డంకి రావడం.. ఇలా ఒకట్రెండు సార్లు జరగ్గానే ఈ కథ ఎలా నడవబోతోంది.. ఎలా ముగియబోతోంది అన్నది ఒక అంచనా వచ్చేస్తుంది. ఒక దశ దాటాక చూస్తే.. పనిగట్టుకుని హీరో కుటుంబాన్ని కష్టాలు పెడుతున్నట్లు అనిపిస్తుంది. మెలోడ్రామా శ్రుతి మించిపోతుంది. ఎంతకీ వేగం పుంజుకోని కథనంతో సగం వరకు ‘3 బీహెచ్‌కే’ చాలా సాధారణంగా అనిపిస్తుంది.

ఐతే ద్వితీయార్థంలో ఇంటి గొడవ పక్కకు వెళ్లి.. హీరో ఉద్యోగ-వ్యక్తిగత జీవితం.. తన చెల్లెలి వైవాహిక జీవితం చుట్టూ కథ నడవడం మొదలుపెట్టాక ప్రేక్షకులకు కొంచెం ఉపశమనం దక్కుతుంది. ఇక్కడ కూడా కథనం కొంచెం ఎగుడుదిగుడుగానే సాగినప్పటికీ.. ప్రథమార్థంతో పోలిస్తే సెకండాఫ్ చాలా మెరుగ్గానే అనిపిస్తుంది. చివరి అరగంటలో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ సినిమా గ్రాఫ్ ను పెంచుతుంది. సెక్యూరిటీ.. కంఫర్ట్ పేరుతో జీవితానికి పరిమితులు విధించుకోకుండా అభిరుచి మేరకు బతకడమే ముఖ్యమని చెప్పే చివరి అరగంట ‘3 బీహెచ్‌కే’లో హైలైట్ గా నిలుస్తుంది. పతాక సన్నివేశాలు హృద్యంగా సాగి సినిమాకు మంచి ముగింపునిస్తాయి. ఫీల్ గుడ్.. ఎమోషనల్ సినిమాలను ఇష్టపడేవాళ్లు.. మరీ అంచనాలు పెట్టుకోకుండా ఒకసారి చూడ్డానికి ‘3 బీహెచ్‌కే’ ఓకే.

**నటీనటులు:**

సిద్దార్థ్ చాన్నాళ్ల తర్వాత తనకు నప్పే పాత్రను ఎంచుకున్నాడు. నటన కొత్తగా ఉందని చెప్పలేం కానీ.. ప్రభు పాత్రకు అవసరమైనట్లు నటించాడు. వేర్వేరు వయసులకు తగ్గట్లుగా తన లుక్ ను మార్చుకునేందుకు అతను పడ్డ కష్టం తెరపై కనిపిస్తుంది. ఆయా వయసులకు తగ్గ హావభావాల్లోనూ వైవిధ్యం చూపించాడు. శరత్ కుమార్ తన అనుభవాన్ని చూపించాడు. వాసు పాత్రకు న్యాయం చేశాడు. ఆయనకు జంటగా నటించిన దేవయాని కూడా బాగా చేసింది. హీరో చెల్లెలి పాత్రలో ‘గుడ్ నైట్’ ఫేమ్ మీథా రఘునాథ్ ఆకట్టుకుంది. సిద్ధుకు జోడీగా నటించిన చైత్ర హీరోయిన్ లాగా కాకుండా ఒక పాత్రధారిలా కనిపించడం భిన్నంగా అనిపిస్తుంది. యోగిబాబు పర్వాలేదు. తన నుంచి ఆశించే స్థాయి కామెడీ అయితే ఇందులో లేదు.

**సాంకేతిక వర్గం:**అమృత్ రామ్ నాథ్ సినిమా నడతకు తగ్గ నేపథ్య సంగీతాన్ని అందించాడు. చాలా వరకు ఎమోషనల్ టచ్ కనిపిస్తుంది బీజీఎంలో. కొన్నిసార్లు డోస్ ఎక్కువైనట్లు అనిపిస్తుంది. దినేష్ కృష్ణన్- జితిన్ ల ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ ఆకట్టుకుంటాయి. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. రాకేందు మౌళి మాటలు బాగున్నాయి. రచయిత-దర్శకుడు శ్రీ గణేష్.. ప్రస్తుతం తమిళ చిత్రాల సక్సెస్ ట్రెండును అందిపుచ్చుకునే కథను ఎంచుకున్నాడు. ఎమోషనల్ సీన్లను బాగా డీల్ చేశాడు. కానీ తన స్క్రీన్ ప్లే రొటీన్ గా సాగింది. ఎక్కువమంది కనెక్ట్ అయ్యే కథ రాసుకోవడం బాగున్నా.. తన టేకింగ్ మాత్రం సోసోగానే సాగింది.

# వరుణ్- గాంధీ మూవీ.. కొత్త అప్డేట్ ఏంటంటే?




మెగా హీరో వరుణ్ తేజ్.. సరైన సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. విభిన్నమైన జోనర్లలో సినిమాలు చేస్తున్నా.. అనుకున్నట్లు మాత్రం మెప్పించలేకపోతున్నారు. ఆపరేషన్ వాలంటైన్, మట్కా వంటి మూవీస్ చేసినా ఆశించిన మేరకు ఆకట్టుకోలేకపోతున్నారు. బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ టాక్స్ అందుకుంటున్నారు.ఇప్పుడు భిన్నమైన కాన్సెప్ట్ తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు వరుణ్ తేజ్. ఎక్స్ ప్రెస్ రాజా, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఏక్ మినీ కథ వంటి చిత్రాలను తెరకెక్కించిన మేర్లపాక గాంధీతో ప్రస్తుతం వర్క్ చేస్తున్నారు. ఇండో - కొరియన్ హారర్ కామెడీ ఫిల్మ్ గా రానున్న విటి 15 ప్రాజెక్ట్ షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది.ఇప్పటికే హైదరాబాద్ తో పాటు అనంతపురం షెడ్యూల్స్ ను మేకర్స్ పూర్తి చేశారు. తాజాగా ఫారిన్ షెడ్యూల్ ను మొదలుపెట్టారు. ప్రస్తుతం విదేశాల్లో వరుణ్ తేజ్ సహా సినిమాలోని ప్రధాన తారాగణంపై అత్యంత వినోదాత్మక, పవర్ ఫుల్ సీన్స్ ను షూట్ చేస్తున్నారు. సూపర్ బ్యాక్ డ్రాప్ లో స్టన్నింగ్ కంటెంట్ ను మేకర్స్ చిత్రీకరిస్తున్నారు.మూవీకి ఇంటర్నేషనల్ టచ్ కూడా ఫారిన్ షెడ్యూల్ తో ఇస్తున్నారు మేకర్స్. సినిమాను అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్ పూర్తయిన తర్వాత.. షూటింగ్ 80 శాతం పూర్తైనట్లవుతుంది. మిగతాది కూడా త్వరలో కంప్లీట్ చేయనున్నారు.అయితే మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న విటి15 ప్రాజెక్ట్ ను యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మేర్లపాక గాంధీతోపాటు యు విక్రియేషన్స్‌తో కలిసి వరుణ్ తేజ్ చేస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం. కంచె తర్వాత ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ తో ఇప్పుడు మరోసారి వర్క్ చేస్తున్నారు.ఎస్ ఎస్ తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. రితికా నాయక్, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారితోపాటు మరికొందరు టాలెంటెడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు. వారికి సంబంధించిన వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. మరికొద్ది రోజుల్లో టైటిల్ ను రివీల్ చేయనున్నారు. గ్లింప్స్ కూడా విడుదల చేయనున్నారు. మరి అవి ఎప్పుడు వస్తాయో వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM